

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 107 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 18, మార్చి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# కన్నతల్లుల కడుపుకోతలు!



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్





- గారాబంగా పెంచుకున్న పిల్లలు గాడి తప్పుతున్నారు
- వాహనాలు లేకపోతేచదువుకై మొండికేస్తున్నారు
- చదువుల తల్లులు ర్యాగింగ్ భూతాలుగా మారుతున్నారు
- తల్లిదండ్రులకు శోకాలు మిగులిస్తున్న పిల్లలు
- పేరెంట్స్ పోషణలోపమా పిల్లల గారాభక పెంపకమా ఇలా తయారవుతున్నారు
- ఒకప్పుడు చదువుల కోసం ఎగబడిన విద్యార్థులు
- నేడు చదువు అంటేనే చిరాకు పడుతున్నారు
- పైసలుంటే చాలు పని కట్టుకొని పార్టీలు చేసుకుంటున్నారు
- బర్త్ పార్టీలలో చిల్లర డాన్సులకు ఎగబడుతున్నారు
- ఉద్యోగాల సంపాదన కోసం ఉరకలేయలేని విద్యార్థులు : డాక్టర్ బరిగెల శివ

7

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

పగలు ప్రతికారాలతో రెచ్చిపోతున్న విద్యార్థులు భవిష్యత్ తరాలను అంచనా వేయలేకపోతున్నారని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా మందలించారు. ఏ తల్లిదండ్రులైన పిల్లలను గారాభంగా పెంచుతూ వాళ్లు ఎన్ని తప్పులు చేసిన మందలించకుండా వదిలేస్తారో అలాంటి పిల్లలు సమాజంలో అసాంఘిక శక్తుల్లాగా తయారవుతున్నారని తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడినారు. ఉన్నత విద్యలు చదువుకుంటున్న విద్యార్థులు భవిష్యత్తుల నిర్మాణం కోసం దేశ విదేశాల్లో ఉన్నత విద్యతో పాటు ఉద్యోగాలు చేస్తున్నామంటూ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తున్నామని చెప్పుకోవలసిన సందర్భాల్లోనే తల్లిదండ్రుల ఆశలు అడియాశలు చేస్తూ దేశంలో నేర్చుకున్న అలవాట్లని విదేశాల్లో ప్రదర్శిస్తున్నారని దానివల్ల

- మిగతా 2లో..

## చావు "దెబ్బలే" చచ్చేలా చేశాయా

మానసిక వేధింపులే మరణానికి దారి తీశాయి

కల్పితాలతో కదం తొక్కుతున్న అబద్ధాలు

బంగారాలాంటి చదువుల తల్లిని పొట్టన పెట్టుకున్నది ఎవరు

అసాంఘిక శక్తి అధిపత్యంలో ప్రాణాలు కోల్పోయిన శ్రీవిద్య ?

తట్టుకోలేని బాధను గుండెలో దాచుకోలేక ఆత్మహత్య చేసుకుంది

శ్రీవిద్య ఆత్మహత్యపై కాకతీయ యూనివర్సిటీలో ఉద్రిక్తత

విద్యార్థి సంఘాల ర్యాలీ, ధర్నా - కఠిన చర్యల కోసం డిమాండ్ : స్పందించిన వీసీ, రిజిస్ట్రార్లు




## "విద్యానగరం" నుంచి "మత్తు నగరం" వైపు?

వరంగల్‌లో గంజాయి విపత్తు..



2

## ప్రజాపోరాటాలు విజయం సాధిస్తాయని దీని ద్వారా నిరూపితమైంది: కవిత

6

## రవీంద్ర భారతిలో మాజీ ఎమ్మెల్యే

మద్దికాయల ఓంకార్ గారి శత జయంతి వార్షికోత్సవం కార్యక్రమలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సీతక్క

ఓంకార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రి సీతక్క

ఉద్యమాల్లో, ఎమ్మెల్యేగా ఓంకార్ గారు చేసిన సేవలను గుర్తు చేసుకున్న మంత్రి సీతక్క



6



## హైదరాబాద్‌లో వర్షం..

### ఒక్కసారిగా మారిపోయిన వాతావరణం

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హైదరాబాద్ సహా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. సోమవారం సాయంత్రం భాగ్యనగరంలో భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవడంతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. కార్యాలయాల నుంచి ఇంటికి వెళ్లే సమయంలో వర్షం పడటంతో ఉద్యోగులు, వాహనదారులు ఇబ్బందిపడ్డారు. మాదాపూర్, గచ్చిబౌలి, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఖైరతాబాద్, అమీర్‌పేట్, కూకట్‌పల్లి, సికింద్రాబాద్ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. నగరంలో పలుచోట్ల రోడ్లపై నీరు మోకాళ్ల లోతుకు వచ్చింది. నగరంలో పలుచోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీటిని తొలగించేందుకు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు రంగంలోకి దిగాయి.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# “విద్యానగరం” నుంచి “మత్తు నగరం” వైపు?

**వరంగల్‌లో గంజాయి విపత్తు..**

**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**

ఒకప్పుడు “విద్యానగరం”గా పేరు గాంచిన హనుమకొండ నగరం ప్రస్తుతం ఆందోళనకర పరిస్థితిని ఎదుర్కొంటోంది. విద్య కోసం దేశం నలుమూలల నుంచి విద్యార్థులు చేరే ఈ ప్రాంతం, ఇప్పుడు గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా మరియు వినియోగానికి కేంద్రంగా మారుతున్నదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో విద్యాసంస్థలు ఎన్నో ఉన్న ఈ ప్రాంతం గతంలో మేధావులను, ప్రజా నాయకులను తయారు చేసిన నేలగా గుర్తింపు పొందింది. అయితే, ఇటీవల కాలంలో ఎన్‌ఐటి పరిసర ప్రాంతాల్లో, కాకతీయ యూనివర్సిటీలో, కాజీపేట్ , వరంగల్ రైల్వే స్టేషన్,శివనగర్, క్రిస్టియన్ కాలనీ, పెద్దమ్మగడ్డ, యాదవ నగర్, రెడ్డి కాలనీ, హనుమకొండ బస్టాండ్, రంగంపేట, పైడిపల్లి, గ్రేటర్ వరంగల్ మొత్తం ప్రాంతాల్లో గంజాయి విక్రయం బహిరంగంగా జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానికుల ప్రకారం, ఇది చిన్న స్థాయి వ్యాపారం కాదని, దీని వెనుక ఒక సంఘటిత నెట్‌వర్క్ పనిచేస్తోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. “ఇంత విస్తృతంగా గంజాయి అందుబాటులో ఉండటం వెనుక ప్రభావశీల వ్యక్తుల అండ ఉండకపోతే సాధ్యం కాదని” వారు అంటున్నారు. కొంతమంది ప్రజాప్రతినిధుల ప్రమేయంపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇక పోలీసుల పనితీరుపై కూడా ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. కొన్ని సందర్భాల్లో కేసులు నమోదవుతున్నప్పటికీ, గంజాయి విక్రయం మాత్రం నిరంతరంగా కొనసాగుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “పోలీసులు ఈ పరిస్థితిని ఎందుకు అరికట్టలేకపోతున్నారు?” అనే ప్రశ్న సామాన్య ప్రజల్లో వినిపిస్తోంది. ఈ పరిస్థితి యువతపై తీవ్ర ప్రభావం చూపుతోంది. చదువుకోవాల్సిన వయసులోనే కొందరు విద్యార్థులు మత్తుకు బానిసలవుతున్నారని, దాని ప్రభావంతో కుటుంబాల్లో సమస్యలు పెరుగుతున్నాయని తల్లిదండ్రులు చెబుతున్నారు. డబ్బుల కోసం తల్లిదండ్రులను వేధించడం, చిన్నచిన్న నేరాలకు పాల్పడడం వంటి ఘటనలు పెరుగుతున్నాయని సమాచారం. గంజాయి వినియోగం పెరగడంతో దొంగతనాలు, హింసాత్మక ఘటనలు, మత్తులో వాహనాలు నడపడం వంటి సంఘటనలు కూడా అధికమవుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల సమాజ భద్రతపై ప్రభావం పడుతోందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మహిళల భద్రతపైనా ఈ పరిస్థితి ప్రభావం చూపుతోందని నివేదికలు సూచిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో రాత్రి వేళల్లో మత్తులో ఉన్న యువకులు వీధుల్లో తిరగడం, అనుచిత ప్రవర్తన చేయడం వల్ల మహిళలు భయాందోళనకు గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో హనుమకొండ ప్రజలు ప్రభుత్వాన్ని ,పోలీసు యంత్రాంగాన్ని చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గంజాయి రవాణా మార్గాలపై దర్యాప్తు, అక్రమ వ్యాపారాన్ని నడిపిస్తున్న వ్యక్తుల గుర్తింపు, కఠిన చర్యలు తీసుకోవడం వంటి చర్యలు అవసరమని అభిప్రాయపడుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడటానికి తక్షణ చర్యలు తీసుకోవాలని, విద్యాసంస్థల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. “మా పిల్లలను కాపాడండి” అనే విజ్ఞప్తి ఇప్పుడు ప్రతి కుటుంబం నుంచి వినిపిస్తోంది. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే, హనుమకొండ తన “విద్యానగరం” గుర్తింపును కోల్పోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పరిస్థితి మరింత విషమించకముందే సంబంధిత అధికారులు సమగ్ర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.

# డ్రగ్స్ వ్యవహారం.. పైలట్ రోహిత్ రెడ్డికి షోకాజ్ నోటీస్ జారీ చేసిన బీఆర్ఎస్


**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



మొయినాబాద్ డ్రగ్స్ కేసు వ్యవహారం ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీలో పెను తుపాను సృష్టిస్తోంది. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి పార్టీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు క్రమశిక్షణా కమిటీ తీసుకున్న ఈ నిర్ణయం, పార్టీ విలువలకు కట్టుబడి ఉన్నామనే సంకేతాన్ని ఇచ్చే ప్రయత్నంగా కనిపిస్తోంది. రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ లో డ్రగ్స్ వినియోగం జరిగిందని, ఆ సమయంలో ఆయన అక్కడే ఉన్నారనే వార్తలను పార్టీ నాయకత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ నేపథ్యంలో, ఈ విషయంపై 7 రోజుల్లోపు పూర్తిస్థాయి వివరణ ఇవ్వాలని, అప్పటి వరకు పార్టీ అధికారిక కార్యక్రమాలకు, సమావేశాలకు దూరంగా ఉండాలని రోహిత్ రెడ్డికి ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నారు. ఒకవేళ సంతృప్తికరమైన సమాధానం రాకపోతే, పార్టీ నుండి బహిష్కరించే అవకాశం కూడా ఉందనే హెచ్చరికలు జారీ అయ్యాయి.

# శ్రీవారి సర్వదర్శనానికి 18 గంటల సమయం.. శిలాతోరణం వరకు క్యూలైన్లు

**తిరుమల, జై భీమ్ న్యూస్**



తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తుల రద్దీ కొనసాగుతోంది. సర్వదర్శనం కోసం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు వెలుపల ఉన్న శిలాతోరణం వరకు విస్తరించాయి. టోకెన్లు లేని భక్తులకు స్వామివారి దర్శనానికి సుమారు 18 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు మంగళవారం తెలిపారు. నిన్న సోమవారం (మార్చి 16) ఒక్కరోజే 70,606 మంది భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నట్లు టీటీడీ వెల్లడించింది. అదేవిధంగా, 28,415 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం రూ. 4.39 కోట్లుగా నమోదైంది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ కారణంగా వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. కాగా, భక్తులు తమ ప్రయాణ ప్రణాళికలో ఈ రద్దీని దృష్టిలో ఉంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# కన్నతల్లుల కడుపుకోతలు

మొదటి పేజీ తరువాయి

తల్లిదండ్రులతో పాటు దేశ పరువును బుగ్గిపాలు చేస్తున్నారని గుర్తు చేశారు.దేశంలో జరుగుతున్న అరాచకాలకు పూర్తి కారకులు యువతేనంటూ తెలియజేశారు.ఏ రాష్ట్రంలో చూసిన చదువుకుంటున్న యువత ఎక్కువ శాతం చెడు మార్గాలను ఎంచుకుంటున్నారని దానితోపాటు ప్రతి చిన్న విషయాలకు అగ్రహ వేషకులై ఇతర విద్యార్థినీ విద్యార్థులపై అక్కసు వెళ్లగకుతూ కోపగ్రస్తులవుతున్నారని గుర్తు చేశారు.ఆహారపదార్థాల లోపమో మాదకద్రవ్యాల అలవాటో తెలియదు గాని చెడు సహవాసాలకు అలవాటు పడుతూ ఎలాంటి చండాలపు పనులు చేసిన ఎవరు అడగలేరనే బరితెగింపు తనంలో యువత జీవిస్తుండడం తల్లిదండ్రులకు తీరని బాధల మారిపోతుందన్నారు. ఎక్కడ చూసినా 80 శాతం మంది యువత కాలేజీలకు వెళ్లలేరనేది ఆచరణలో బాగంగా భావిస్తూ అల్ప ఆనందాల కోసం తల్లిదండ్రులను వేధిస్తున్నారన్నారు. ఒక తరం యువత మొత్తం చెడు అలవాట్లకు బానిసలై సమాజాన్ని నాశనం చేస్తున్నారని తెలిపారు. రాజకీయ ప్రభావంతో సంబంధం కలిగి అధికార ప్రభావంతో సంబంధం ఏర్పరచుకుంటున్న యువత ఏ విధమైన మార్గాలనైతే ఎంచుకుంటారో వాటినే సరైన మార్గాలుగా భావిస్తూ పాటిస్తూ సమాజం దృష్టిలో చిటపురుగుల తయారవుతున్నారన్నారు. దేశవ్యాప్తంగా ర్యాగింగ్ భూతంలేని విద్యా సంస్థలు లేవని ప్రభుత్వాలు పోలీస్ అధికార వ్యవస్థలు ఎన్ని కఠినమైన ఆంక్షలు విధిస్తున్నప్పటికిని లోలోపల కాకుండా బహిరంగంగానే సీనియర్ విద్యార్థిని విద్యార్థులు జూనియర్ విద్యార్థిని విద్యార్థులపై కక్షలతో కూడిన ర్యాగింగ్ లకు పాల్పడుతున్నారని ముఖ్యంగా అధికారులకు గాని యజమాన్యాలకు కానీ పడని విద్యార్థుల పట్ల ర్యాగింగ్ పెట్రేగిపోతుందని గుర్తు చేశారు.ఇతర దేశాలలో రాత్రంతా పనులు చేస్తూ ఉదయం సేద తీర్చుకునే అలవాటుకు అలవాటు పడుతున్న యువత భారతదేశంలో పొద్దంతా గాలి తిరుగుటకు అలవాటు పడుతూ రాత్రంతా గాంజాయ్ మాఫియాల్లాగా తయారై సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారన్నది ఎలాంటి సందేహం లేదని విమర్శించారు.ఒకవైపు తల్లిదండ్రులు పడరాని కష్టాలు పడుతూ విద్యార్థిని విద్యార్థులను చదివించుకోవడానికి నానా తంటాలు పడుతుంటే తల్లిదండ్రులు పంపిస్తున్న డబ్బులతో కష్టపడి చదువుకోవాల్సిన విద్యార్థిని విద్యార్థులు జల్సాలకు అకలవాటు పడుతూ వాళ్ల జీవితాలనే కాకుండా పక్క వాళ్ళ జీవితాలను కూడా నాశనం చేయడానికి వెనకాడడం లేదన్నారు.పేరుకు మట్టుకే చదువుకుంటున్నామని మిగతాదంతా తల్లిదండ్రులకు తెలియకుండా సీక్రెట్ వ్యవహారాలకు బానిసైపోతూ పరిస్థితులను పట్టించుకోకుండా పద్ధతులు మార్చుకోకుండా పనికిమాలిన ఆలోచనలను మెదడులో నింపుకుంటూ కన్న తల్లిదండ్రులను కంటతడి పెట్టిస్తున్నారని తీవ్రంగా మందలించారు.యువతను ప్రశ్నిస్తే ఏకంగా దాడులు చేసే స్థాయికి వెళ్తున్నారని యువతను మందలిస్తే దాడులు చేసి చూపిస్తున్నారని అన్ని రాష్ట్రాల్లో ఇదే తంతు నడుస్తుండడం ఒకరకంగా చెప్పాలంటే యువత జీవితాలను యువత నాశనం చేసుకుంటూ కన్నతల్లి తండ్రులకు కడుపుకోతను మిగిలిస్తున్నారని బాధపడ్డారు.చిన్ననాటి నుండే పిల్లలను క్రమశిక్షణకు అలవాటు పడేలా పెంచగలిగినట్లయితే ప్రస్తుత కాలాలను తట్టుకొని కాస్తయినా నిలబడగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.తల్లిదండ్రుల పోషణ తల్లిదండ్రుల క్రమశిక్షణ పిల్లలపై ప్రభావం చూపకపోతుండడం వల్ల చేతికొచ్చిన యువత అంతా చెడు అలవాట్లకు బానిసలు అవుతూనే ఉన్నారని గుర్తు చేశారు.ఒక వర్గం తల్లిదండ్రులంతా తమ తమ పిల్లల మంచి చెడులను గమనించకుండా వాళ్ళు ఏది చేసినా పర్వాలేదు లే అంటూ మెచ్చుకునే భ్రమలో వాళ్లను వాళ్లే నాశనం చేసుకుంటున్నారని గుర్తు చేశారు.విద్యా సంస్థలలో ర్యాగింగ్ భూతాలు పెరిగిపోతుండడం వల్ల బంగారం లాంటి విద్యార్థిని విద్యార్థులు బలైపోతున్నారని బాధపడ్డారు.అన్ని విద్యాసంస్థలలో భయానాతి భయంకరమైన మానసిక వేదనలు ఎదుర్కొంటున్న విద్యార్థిని విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వేదనపడ్డారు.ర్యాగింగ్ తో పాటు దాడులు చేస్తుండడం వల్ల సెన్సిటివ్ విద్యార్థులు సెన్సిటివ్ విద్యార్థినిలు ఎవరికి చెప్పకుండానే బలవర్మరణాలకు పాల్పడుతున్నారని ఇట్టి బలవంతపు బలవన్మరణాల వెనుక ప్రతి సంఘటనకు ఒక దుష్టశక్తులు ఉంటున్నాయని సమాజాన్ని పాడు చేయడం కోసం అదృశ్య శక్తుల రూపంలో కొంతమంది అసాంఘిక శక్తులు సంఘవిద్రోహశక్తులను తయారు చేస్తూ గ్రూపులుగా సిద్ధపరుస్తూ విద్యాసంస్థల మీదకు సమాజం మీదకు ఉసిగొలుపుతున్నారని వాళ్లంతా మంచిగా చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థుల పట్ల క్రమశిక్షణగా ఉంటున్న అనామకులైన విద్యార్థినిల పట్ల తీవ్రమైన కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని బహిరంగంగానే చెప్పారు.ఈ రోజుల్లో ఆడపిల్లలు చదువుకోవాలంటేనే ఎంతో భయం వేస్తుందని తల్లిదండ్రులు బిక్కుబిక్కుమంటూ బ్రతుకుతున్నారని గుర్తు చేశారు.మనుషులను మృగాలుగా చూడడం అంటే ఏమో అనుకుంటున్నా రోజుల్లో మానవత్వమే మృగాల్లాగా మారిపోయి అమాయకుల వెంటపడుతూ ప్రాణాలు తీసుకునే వరకు వేధించే స్థాయికి చేరుతున్నారంటే మనుషుల బ్రతుకులు మానవ మృగాలతో సమానంగా మార్పు చెందుతున్నాయన్నది పచ్చి నిజమన్నారు.ఉద్యోగుల పిల్లలు అధికారుల పిల్లలు బయట దేశాలలో చదువుకుంటున్నారంటే దానికి కారణం దేశంలో రక్షణ లేకపోవడమేనని సూటిగా స్పష్టంగా వెల్లడించారు.దేశ సరిహద్దులు దాటి కేవలం కోట్ల రూపాయలు వెచ్చిస్తూ చదువుకోవాల్సిన అవసరం దేశ యువతకు ఏమొచ్చిందంటూ తెలిపారు.కేవలం దేశంలో విద్యా ప్రమాణాలు పూర్తిగా నలిగిపోతుండగా దేశంలో యువతకు ఏమాత్రం భద్రత లేకుండా పోతుండడం వల్ల రాజకీయ నాయకుల పిల్లలతో పాటు ప్రభుత్వ అధికారుల పిల్లలతో పాటు వ్యాపారస్తుల పిల్లలతో పాటు పారిశ్రామికవేత్తల పిల్లలతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు ప్రతి ఒక్కరు ఎక్కువగా దేశాన్ని వదిలి బయట దేశాల్లో చదువుకోవడానికి ప్రాధాన్యతనిస్తున్నారని అదంతా కేవలం భారత దేశ విద్యా ప్రమాణాల విలువల సిద్ధపాటు రసగుబారుతూ అసమర్థతతో విద్యా ప్రమాణాలు పెంచబడడానికి దారితీస్తుందని తెలిపారు.ఏ విద్యాసంస్థలలోనైతే విద్యా ప్రమాణాలు నైతికంగా దిగజారిపోతాయో ఆయా విద్యాసంస్థలలో అసాంఘిక కార్యకలాపాలు ర్యాగింగ్ భూతాలు విచ్చలవిడిగా పెరిగిపోతూ సామాన్య విద్యార్థిని విద్యార్థుల మానప్రాణాలను గాల్లో కలుపుతున్నారని తెలుపుతూనే అమాయక విద్యార్థిని విద్యార్థులు ఈ దేశ విద్యాసంస్థలలో చదువుకొని బ్రతకలేని పరిస్థితులు తలెత్తుతున్నాయని వీటన్నిటికీ కారణం ఆయా విశ్వవిద్యాలయాల్లో అధికార హోదాలో అసాంఘిక శక్తులు పెరిగిపోతుండడం వల్లనే సాధారణ విద్యార్థులపై ర్యాగింగ్ భూతాలు రెచ్చిపోతున్నాయని గుర్తు చేశారు.అన్ని ప్రభుత్వాలు తరపున ప్రభుత్వ అధికారిక కార్యాలయాలు ర్యాగింగ్ భూతాలపై డ్రగ్స్ నిర్మూలనపై క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమాలు ఎంత పెద్ద స్థాయిలో నిర్వహిస్తున్నారో అంతే పెద్ద స్థాయిలో అసాంఘిక శక్తులు ఆగడాలు పెరిగిపోతున్నాయన్నది మాత్రం పచ్చి నిజం అన్నారు.మొత్తం మీదుగా కన్న తల్లిదండ్రులకు కన్నీరు మిగిల్చడానికి ఆడ మగ తేడా లేకుండా విచ్చలవిరిగా తిరుగుతున్నారని సమాజాన్ని ప్రబావితం చేయలేని ప్రభుత్వాలు విద్యార్థులను ఏ విధంగా పట్టించుకుంటారు అంటూ నిలదీశారు.వ్యవస్థలను ప్రభుత్వాలను ప్రశ్నించకూడదు అనే ఏకైక కారణంతో అసాంఘిక శక్తుల రూపంలో సామాన్యులపై దాడులు జరుగుతున్నాయని ప్రత్యక్షంగా గుర్తు చేశారు.ప్రాణం విలువ ప్రాణం ఖరీదు తెలిసిన వాళ్ళు ప్రవర్తిస్తున్న పద్ధతులను ఇతరులు పాటిస్తారేమోనని ఆశపడుతున్న ప్రతి సందర్భంలో ప్రాణం విలువ తెలవని ప్రాణం ఖరీదు తెలవని సంఘవిద్రోహశక్తులు సమాజ నిర్మూలనను పెంచి పోషిస్తున్నారని కేవలం వాళ్ళ వల్లనే దేశంలోని యువత చెడిపోతున్నారని గుర్తుకు చేశారు.ప్రతిరోజు రాత్రి వేళలో ద్విచక్ర వాహనాలతో బయట తిరుగుతున్న యువత పచ్చి గంజాయికి బానిసవుతున్నారని కన్న తల్లిదండ్రుల ఆశయాలను కనీసం కూడా నిలబెట్టలేని దరిద్రపు జీవితాలను అనుభవిస్తున్న యువత 80శాతం కలరని బాధపడ్డారు.కన్నతల్లులకు కడుపుకోతను మిగిలిస్తున్న యువత చేజేతులారా జీవితాలను నాశనం చేసుకుంటుండగా కన్నతల్లులను కన్నీరు పెట్టిస్తున్న యువతి యువకులు అసాంఘిక శక్తుల రూపంలో బలి పశువులుగా చూస్తున్నామని అవి కాస్త పెరుగుతూనే ఉన్నాయి తప్ప ఎక్కడ తగ్గడం లేదన్నారు.మన సమాజం మన నిర్మాణం మన భావితరం అనే సూక్తులు ఎప్పుడో చచ్చిపోయాయని స్వార్థం, డబ్బు, ఆనందం, ఆచారం, వ్యభిచారం, సొంత లాభం, అసూయ, విద్వేశం , కుట్రలు,రాగద్వేషాలు అహంకారపు భావాలు,బరితెగింపు జీవితాలు, సమాజంలో పుష్కలంగా పెరిగిపోతున్నాయని వాటన్నిటిలో ఇరుక్కుపోతున్న యువత కన్న తల్లిదండ్రులకు కటిక చీకటి దారులను ఏర్పాటు చేస్తూ కన్నీటిని మిగిలిస్తున్నారని బాధపడ్డారు.

# హనుమకొండలో జిల్లా స్థాయి మోడల్ యునైటెడ్ నేషన్స్ సదస్సు




**హన్మకొండ, 17 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మోడల్ యునైటెడ్ నేషన్స్ (ఎంయూఎన్) సదస్సు నిర్వహించారు. జిల్లాలోని 16 పీఎం శ్రీ పాఠశాలల నుండి ఎంపికైన 48 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితి పర్యావరణ అసెంబ్లీ కమిటీకి సంబంధించిన “రెగ్యులేటింగ్ ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్స్ అఫ్ కెమికల్స్ అండ్ హాజరుదౌస్ వేస్ట్” అంశంపై చర్చలు జరిపారు. పర్యావరణాన్ని కలుషితం చేసే చర్యలను ఏ దేశం కూడా అనుసరించకూడదని, రసాయన కాలుష్యాన్ని నివారించేందుకు కట్టుదిట్టమైన చర్యలు అవసరమని విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ముగింపు కార్యక్రమానికి హనుమకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. రవి హాజరై మాట్లాడుతూ, ఇలాంటి సదస్సులు విద్యార్థుల్లో అంతర్జాతీయ అవగాహన, నాయకత్వ లక్షణాలు, ప్రజెంటేషన్ నైపుణ్యాలను పెంపొందిస్తాయని అన్నారు. పర్యావరణ సమస్యలపై అవగాహన పెరగడం ద్వారా మానవ మనుగడకు ఉన్న ప్రమాదాలను అర్థం చేసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. జిల్లా విద్యాధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సామాజిక సమస్యలను అర్థం చేసుకుని సమాజ శ్రేయస్సుకు తోడ్పడే విధంగా తీర్చిదిద్దబడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. మన్మోహన్, అలిగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, డి. నవీన్ కుమార్, ఎ. అశోక్ కుమార్, ఎన్. రాధాకృష్ణ చారి, కె. నరసయ్య తదితరులు పాల్గొన్నారు. జిల్లా స్థాయి సదస్సు అనంతరం రాష్ట్ర స్థాయి యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్‌కు 11 మంది విద్యార్థులను ఎంపిక చేసి, వారికి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

# బీజేపీ కార్యకర్తలపై వరుస దాడులు జరుగుతున్నాయి


**డీజీపీకి రాంచందర్ రావు ఫిర్యాదు**


**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



రాష్ట్రంలో బీజేపీ కార్యకర్తలపై జరుగుతున్న వరుస దాడులను నిరసిస్తూ తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు నేడు డీజీపీ శివధర్ రెడ్డిని కలిశారు. పోలీస్ యంత్రాంగం అధికార పక్షానికి కొమ్ముకాస్తోందని ఆరోపిస్తూ ఆయన డీజీపీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి పెరిగిన ఆదరణను చూసి ఓర్వలేకనే కక్షపూరితంగా దాడులకు దిగుతున్నారని మండిపడ్డారు. పోటీ చేయవద్దని హెచ్చరించినా ధైర్యంగా నిలబడిన బీజేపీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ ప్రత్యర్థులే కాకుండా, సాక్షాత్తూ పోలీసులే దాడులకు పాల్పడటం దారుణమని ధ్వజమెత్తారు. గతంలో నల్గొండ ఎస్పీ, నిన్న పరిగి సీఐ బీజేపీ కార్యకర్తలపై భౌతిక దాడులు చేసిన ఘటనలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. హోం శాఖను తన వద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అరాచకాలపై తక్షణమే స్పందించాలని రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. పోలీస్ శాఖ అంతా కాంగ్రెస్ కార్యకర్తల విభాగంలా మారిపోయిందని ఆయన ఘాటుగా విమర్శించారు. అయితే, రాష్ట్ర డీజీపీ తమ ఫిర్యాదుపై సానుకూలంగా స్పందిస్తూ విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఒకవేళ విచారణలో న్యాయం జరగకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కాంగ్రెస్ నాయకత్వానికి ఆయన హెచ్చరికలు జారీ చేశారు.

# నగరంలో వరదముంపు నివారణకు పక్కా ప్రణాళికలు తయారు చేయండి





**హన్మకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్**
**ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ ఇరిగేషన్ రెవిన్యూ సర్వే విభాగాలతో సమావేశం**
**దృశ్య మాధ్యమం ద్వారా నగరం లోని నాలా ల స్థితి గతుల పరిశీలన**
**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17 మార్చి 2026:**

**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

నగరంలో వరదముంపు నివారణకు పక్కా ప్రణాళికలు తయారు చేయాల్సిన అవసరం ఉందని హన్మకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో బల్దియా కు చెందిన ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ విభాగాలతో పాటు ఇరిగేషన్ రెవిన్యూ సర్వే విభాగాలతో నిర్వహించిన సమావేశం లో కలెక్టర్/ కమిషనర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా దృశ్య మాధ్యమం ద్వారా గూగుల్, డ్రోన్ సర్వే ద్వారా సేకరించిన నగర మ్యాపింగ్ సంబంధిత సమాచారాన్ని స్క్రీన్ పై ప్రదర్శిస్తూ నగరం లో ప్రధాన నాలాలు ప్రారంభమయ్యి ముగిసే వరకు గల ప్రాంతాలను ఆయా ప్రాంతాల్లో వాటి వెడల్పులు ఇందుకు అవరోధం గా ఉన్న నిర్మాణాలు బ్రిడ్జి లు కల్వర్టు లను కలెక్టర్ కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బల్దియా వ్యాప్తం గా యు జీ డి నిర్మాణ నేపథ్యం లో స్టాం వాటర్ డ్రైన్ ల ఏర్పాటుకు ఇరిగేషన్, సర్వే విభాగాలు సంయుక్తం గా సమగ్ర సర్వే చేపట్టాలని ఇందుకోసం సంబంధిత కన్సల్టెన్సీ వారితో సమావేశం నిర్వహించి డేటా సేకరించడం జరుగుతుందని నగర పరిధి లో గల 130-140 వాటర్ బాడీస్ వాటికి అనుసంధానమై ఉన్న నాలాల సమాచారాన్ని ఇరిగేషన్ విభాగం వారు అందజేయాలని నగరం లోని ప్రధాన నాలాలు వాటికి కనెక్ట్ అయి ఉండే నాలా ల పై సర్వే నిర్వహించి సమాచారం అందించాలని, ప్రస్తుతం ప్రాజెక్ట్ ప్రిపరేషన్ దశలో ఉన్నందున ఎన్ ఐ టి వారి సహకారాన్ని తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. బల్దియా పరిధి లోని 66 డివిజన్ ల పరిధి లో పక్కా గా నాలా మార్కింగ్ చేయాలని నాలా లు గతం లో ఏవిధంగా ఉండేవని ప్రస్తుతం వాటి స్థితి గతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఒక్కో నాలా ఎంత వెడల్పు ఉండాలి వంటి అంశాల పై సమగ్రం గా అధ్యయనం చేయాలని, నాలా విస్తరణ లో ఏమైనా నిర్మాణాలు ప్రభావితం అయ్యే అవకాశం ఉన్న వాటిని గుర్తించి అంచనాలు తయారు చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్ రావు, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏ డి సర్వే శ్రీనివాసులు ఈ ఈ లు రవి కుమార్ సంతోష్ బాబు ఇరిగేషన్ డి ఈ హర్షవర్ధన్ సుచరణ్ బల్దియా డి ఈ లు మొజామిల్ రోజా రాణి తదితరులు పాల్గొన్నారు.

# సిలిండర్ల కొరతకు వ్యతిరేకంగా ఆప్ నిరసన

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

రాష్ట్రంతో సహా దేశవ్యాప్తంగా అకస్మాత్తుగా ఏర్పడిన గ్యాస్ సిలిండర్ల కొరత కారణంగా దేశ సామాన్యుడు ఈరోజు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాడు. కోట్లాది మంది ప్రజలు అకస్మాత్తుగా నిరుద్యోగులుగా మారి, వీధులపాలయ్యే పరిస్థితిని సృష్టించిన బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా ఆమ్ ఆద్మీ పార్టీ మంగళవారం రోజు తీవ్ర నిరసన చేపట్టింది. నగరంలోని ఇండిపెండెన్స్ పార్క్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం గుండప్ప ఇలా అన్నారు, "ప్రధానమంత్రి మోదీ అనుసరిస్తున్న అమెరికా బానిసత్వ విదేశాంగ విధానం కారణంగా దేశంలో లక్షలాది మంది ప్రజలు అకస్మాత్తుగా నిరుద్యోగులుగా మారుతున్నారు. గతంలో కరోనా సంక్షోభ సమయంలో కూడా ప్రజలను ఇలాంటి ఇబ్బందుల్లోకి నెట్టిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం, ప్రతిరోజూ తప్పుడు అడుగులు వేస్తూ సామాన్య ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది. ప్రపంచంలో క్లిష్ట పరిస్థితుల్లో కూడా భారతదేశం తన అలీన విధానాన్ని కొనసాగించింది. కానీ ఇప్పుడు ప్రధానమంత్రి మోదీ తన రహస్యాలను కప్పిపుచ్చుకోవడానికి అమెరికా, ఇజ్రాయెల్‌లకు అనుకూలంగా లొంగిపోయే విధానాన్ని అనుసరిస్తున్నారని దేశ ప్రజలు గమనించాలి. రాష్ట్రంలో, దేశంలో తలెత్తిన వంటగ్యాస్ సరఫరాను తక్షణమే సజావుగా చేయకపోతే, పార్టీ మరింత తీవ్రమైన పోరాటానికి దిగాల్సి వస్తుంది." పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. సతీష్ కుమార్ మాట్లాడుతూ, "రాష్ట్రవ్యాప్తంగా బ్లాక్ మార్కెట్ ఉత్పత్తులను అధిక ధరలకు విచ్చలవిడిగా అమ్మడాన్ని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. ఆహార సరఫరా శాఖ మంత్రి మునియప్ప అసెంబ్లీలో నిస్సహాయంగా మాట్లాడటం నిజంగా విచారకరం. ఇంతటి క్లిష్ట పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం చూసీచూడనట్లు వదిలేయడాన్ని పార్టీ సహించదు." అని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రచార కమిటీ ఉపాధ్యక్షుడు లక్ష్మీకాంత్ రావు, రుద్రయ నవలీ మఠం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జగదీష్ వి. సదాం, లోహిత్ కుమార్, ఉషా మోహన్, పుష్ప కేశవ్, రవికుమార్ మరియు అనేక ఇతర నాయకులు, కార్యకర్తలు ఈ నిరసనలో పాల్గొన్నారు.






# ప్రమాద శాత్తుకు గాయపడిన అరుణ్ కుమార్‌ను పరామర్శించిన

**బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న**

**ములుగు జిల్లా మార్చి17: జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా,గోవిందరావుపేట మండలం,ముత్తాపూర్ గ్రామనికి చెందిన మందపల్లి శ్రీనివాస్ కుమారుడైన అరుణ్ కుమార్ కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తుకు గాయపడి హైదరాబాదు హాస్పిటల్ లో చికిత్స పొంది ఆపరేషన్ చేయించుకొని ఇంటివచ్చి విశ్రాంతి తీసుకుంటున్నా. ఈ విషయం తెలుసుకున్న ప్రజా నాయకుడు భూక్య జంపన్న శ్రీనివాస్ అరుణ్ కుమార్ ఇంటీకి వెళ్ళి ఆరోగ్యం పరిస్థితి తెలుసుకొని వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని నింపారు. మీకు మీ కుటుంబానికి మేము అండగా ఉంట్టాము ఎ ఆపద ఉన్న నేను ఉన్న అని మర్చిపోకండి సాయ సహకారాలు అందిస్తాము బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు అండగా ఉంటుంది అన్న మాట గుర్తుచేశారు.



**15వ వార్డు బి.ఆర్.ఎస్ పార్టీ కౌన్సిలర్ గా గెలుపొందిన రెసోజు పద్మ వేణుగోపాల చారి దంపతులను మర్యాదపూర్వకంగా కలిసిన కాకతీయ యూనివర్సిటీ రజక విద్యార్థి సంఘం ఇన్చార్జి కోరపల్లి రాజేష్.ఇటీవల జరిగిన మునిసిపాలిటీ ఎన్నికల్లో ములుగు జిల్లా నుండి 15వ వార్డు బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలుపొందిన రేసోజు పద్మ వేణుగోపాల చారి దంపతులను ములుగులో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కోరపల్లి రాజేష్.**
**- (ములుగు జిల్లా జై భీమ్ న్యూస్)**

# హైదరాబాద్‌లోని ఏ-1 ఫ్రెష్ చికెన్ మార్ట్‌లో కుళ్లిన 610 కిలోల చికెన్ పట్టివేత

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్‌లో భారీ మొత్తంలో కుళ్లిన చికెన్‌ను పట్టుకున్నారు. ముషీరాబాద్ బాపూజీనగర్‌లోని ఏ-1 ఫ్రెష్ చికెన్ మార్ట్‌లో వారాసిగూడ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. పోలీసులు సుమారు 610 కిలోల కుళ్లిన చికెన్‌ను గుర్తించారు. దుకాణ యజమాని షేక్ షకీల్ పాడైన చికెన్‌ను విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. తనిఖీల సందర్భంగా మాంసం దుర్వాసన రావడంతో పాటు ఎలుకలు, పిల్లులు సంచరించే అపరిశుభ్రత ప్రాంతంలో నిల్వ ఉంచినట్లు గుర్తించారు. దీంతో చికెన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా చికెన్ దుకాణం దుకాణ లైసెన్స్‌ను తనిఖీ చేయగా, గడువు ముగిసి ఏడాది దాటినా రెన్యూవల్ చేసుకోలేదని గుర్తించారు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

# ఎల్పీజీ గ్యాస్ ఎఫెక్ట్.. ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం




**(ఆంధ్రప్రదేశ్ జై భీమ్ న్యూస్)**

అంతర్జాతీయంగా (ఎల్ పి జి )గ్యాస్ సరఫరా సమస్యలు నెలకొన్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే 11,400 ఇండక్షన్ స్టవ్‌లు పంపిణీ త్వరలో మరో 44,346 స్టవ్‌లు పంపిణీ రాష్ట్రంలోని అన్నిఅంగన్వాడీలకు అందుబాటులోకి ఈ కార్యక్రమాన్ని (ఎనర్జీ ఎఫెల్సీన్సీ సర్వీసెస్ లిమిటెడ్ ఈ ఈ ఎస్ ల్) సహకారంతో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అమలు చేస్తోంది. అంగన్వాడీల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందించే పౌష్టికాహారం తయారీలో ఎలాంటి అంతరాయం రాకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# క్యాన్సర్ కణాల వెనుక అదృశ్య శక్తి

**(ఢిల్లీ : జై భీమ్ న్యూస్)**



మానవ శరీరంలోని కణాలు.. కణజాలాలు, ఎముకలు, అవయవాల వంటి భౌతిక రూపాలను తాకకుండానే అనుభూతి చెందగలవని ఓ అధ్యయనం వెల్లడించింది, క్యాన్సర్ కణాలకు 10 మైక్రాన్‌ల దూరంలోని వాటిని అనుభూతి చెందగలిగే శక్తి ఉంటుందని.. సాధారణ కణాలు ఒకేసారి కలిసికట్టుగా ప్రయత్నిస్తే 100 మైక్రాన్‌ల దూరంలోని వాటినీ పసిగట్టగలవని పేర్కొంది. అమెరికాలోని వాషింగ్టన్ యూనివర్సిటీ పరిశోధకులు చేసిన ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. కణాలకున్న ఈ ప్రత్యేక సామర్థ్యాన్ని పరిశోధకులు 'డెప్త్ మెకానో సెన్సింగ్'గా వ్యవహరిస్తున్నారు. వాషింగ్టన్ యూనివర్సిటీ-స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో మెకానికల్ ఇంజినీరింగ్, మెటీరియల్ సైన్స్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న అమిత్ పాఠక్ ఈ అధ్యయనంలో కీలకపాత్ర పోషించారు. ఆయన మాట్లాడుతూ.. "కణాలు వాటి చుట్టూ ఉండే కొలాజెన్ ఫైబర్‌ను నెట్టడం ద్వారా తమకు సమీపంలో ఉన్నది మెత్తని కణజాలమా, ఎముకా? లేదా కణితా అనేది తెలుసుకుంటున్నాయి. తద్వారా తమకు అనుకూలంగా ఉన్న మార్గంలో ప్రయాణిస్తున్నాయి. క్యాన్సర్ కణాలు ఇదే నైపుణ్యాన్ని ఉపయోగించి కణితి నుంచి వెలుపలికి వ్యాపిస్తున్నట్లు పరిశోధనలో తేలింది. ఆ తర్వాత అవి పరిశీలనకు దొరకకుండా నేరుగా కణజాలాలను ఆక్రమిస్తున్నాయి. క్యాన్సర్ కణాలకున్న ఈ సామర్థ్యాన్ని ఏదో రకంగా నిలువరించగలిగితే ఆ సమస్య శరీరం మొత్తానికి వ్యాపించకుండా రక్షించవచ్చు. ఆ దిశలో పరిశోధనలు సాగుతున్నాయి" అని వివరించారు.

# కాకతీయ విశ్వవిద్యాలయ మెకానికల్ ఇంజనీరింగ్ పరిశోధకుడు డాక్టర్ చల్లా కరుణాకర్‌కు డాక్టరేట్ ప్రదానం

**(కేయూ జై భీమ్ న్యూస్)**



కాకతీయ విశ్వవిద్యాలయ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగ పరిశోధకుడు చల్లా కరుణాకర్‌కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ చల్లా కరుణాకర్ " డెవలప్మెంట్ అండ్ క్యారెక్టర్ అఫ్ హైబ్రిడ్ సెల్యులోస్ కంపోసిట్స్" అనే అంశంపై విభాగ సహాయ ఆచార్యలు డాక్టర్ (సి ఛ్ రాధిక పర్యవేక్షణలో) పూర్తీ చేసారు, హనుమకొండ కు చెందినా డాక్టర్ చల్లా కరుణాకర్ ప్రస్తుతం హనంకొండ లోని కిట్స్ కాలేజీ లో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ చల్లా కరుణాకర్ ను అబినందించారు.

# కాకతీయ విశ్వవిద్యాలయ అర్థశాస్త్ర విభాగ పరిశోధకుడు డాక్టర్ జగన్ ఎ.కు డాక్టరేట్ ప్రదానం

**(కేయూ జై భీమ్ న్యూస్)**



కాకతీయ విశ్వవిద్యాలయ అర్ధశాస్త్ర విభాగ పరిశోధక విద్యార్థి జగన్ ఎ. కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ జగన్ ఎ. ("సోషియో-ఎకనామిక్ డెవలప్మెంట్ అఫ్ ఆదివాసీ ట్రైబల్స్ - ఎ స్టడీ ఇన్ తెలంగాణా )' అనే అంశం పై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య టి.పాపి రెడ్డి పర్యవేక్షణలో పూర్తీ చేసారు, జగిత్యాల జిల్లా, బుగ్గారం మండలం,శకల్ల గ్రామానికి చెందిన డాక్టర్ ఎ.జగన్. ప్రస్తుతం ఏకలవ్య మోడల్ స్కూల్లో పిజిటి టీచర్ గా పని చేస్తున్నారు. పలువురు బోధనా, బోదనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ జగన్ ఎ. ను అబినందించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

## కాకతీయ విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి ఆచార్య ఎన్. లింగమూర్తి మృతికి శ్రద్ధాంజలి




**(కేయూ జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి, విశ్రాంత అర్థశాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య లింగమూర్తి అకస్మిక మరణానికి సంతాపంగా నేడు విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి సమక్షంలో జరిగింది. రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం గారు ఆచార్య లింగమూర్తి గారి జీవిత విశేషాలను చదివి వినిపించారు. అనంతరం సభలో పాల్గొన్న బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు రెండు నిమిషాల మౌనం పాటించి ఆయనకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, పుల్లూరి సుధాకర్, డాక్టర్ చిర్రా రాజు, ఆచార్య రాజేందర్ కట్ల, ఆచార్య టి. మనోహర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అందరూ ఆచార్య లింగమూర్తి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## సాదిక్ పాషాను పరామర్శించిన గ్రంథాలయ మాజీ చైర్మన్ పోరిక గోవిందనాయక్

**ములుగు జిల్లా మార్చి 17 : జై భీమ్ న్యూస్**



ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పసర గ్రామానికి చెందిన అజీజ్ పాషా అన్నగారైన సాధిక్ పాషా అనారోగ్యంతో హనుమకొండ మ్యాక్స్ కేర్ హాస్పటల్లో చికిత్స పొందుతున్నారు అని తెలుసుకొని ఈ రోజు సాధిక్ పాషను పరామర్శించి వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి నేనున్నానని ధైర్యాన్ని కల్పించి సాదిక్ పాషా త్వరగా కోలుకొని మన మధ్యకు వస్తారని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్.

## మేడారంలో బ్యాంకు ఏర్పాటు చేయాలి

**టీడీపీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి దారావత్ దేవా నాయక్ డిమాండ్**
**మేడారం ప్రాంతం ప్రజలు అందరు స్పందించాలి అని విజ్ఞప్తి**

**తాడ్వాయి మార్చి :17 జై భీమ్ న్యూస్**



ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో ఏదైనా ప్రభుత్వ బ్యాంకు బ్రాంచ్ ఏర్పాటు చేయాలి అని టీడీపీ నియోజకవర్గం ఇంచార్జ్ దారావత్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు మేడారం లో టీడీపీ నియోజకవర్గం ఇంచార్జ్ దారావత్ దేవా నాయక్ మాట్లాడుతూ బ్యాంకు మేడారం ప్రాంతం లో ఏర్పాటు చేసినట్లు అయితే మేడారం చుట్టు ప్రక్కల ఉన్నటువంటి 18 గ్రామాలలోని ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది అని ఇప్పుడు బయక్కపేట, కాల్వపల్లి నార్లపూర్ వెంగ్లాపూర్ గోనేపల్లి వాళ్ళు గోవిందరాపేట కు సుమారుగా 30 కిలోమీటర్లు దూరం వెళ్తున్నారు అని కన్నెపల్లి, కొత్తూరు ఊరట్టం, మేడారం వాళ్ళు తాడ్వాయి పోవడానికి చాలా ఇబ్బంది గా ఉంది అని మేడారం ప్రాంతం ప్రత్యేక మండలం గా ఏర్పాటు అయితే ఎలాగో బ్యాంకు వస్తుంది కానీ ప్రజల లో అసంతృప్తి రాకముందే బ్యాంకు ఏర్పాటు చేయాలి అని, బ్యాంకు ఏర్పాటు కోసం త్వరలో ములుగు కలెక్టర్ గారికి, ప్రిన్సిపల్ సెక్రటరీ గారికి వినతి పత్రం ఇస్తాం అన్నారు మేడారం లో బ్యాంకు ఏర్పాటు చేయాలి అని వివిధ రాజకీయ పార్టీ ల నాయకులు మహిళా లు యువత ప్రతి ఒక్కరు స్పందించి ప్రశ్నించి బ్యాంకు సాధించుకోవాలి అని విజ్ఞప్తి చేశారు.

## స్పీకర్ జడ్జిమెంట్‌ను ప్రశ్నించిన కేటీఆర్

## తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

స్పీకర్ జడ్జిమెంట్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించడం ఆయన అహంకారానికి నిదర్శనమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శాసనసభలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ టిక్కెట్‌పై ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి కాంగ్రెస్ తరఫున ఎంపీగా పోటీ చేశారని సభ దృష్టికి కేటీఆర్ తీసుకువచ్చారు. దీనిపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పందిస్తూ, కేటీఆర్ జడ్జిమెంట్ కాపీని పూర్తిగా చదివి మాట్లాడాలని సూచించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సభాపతి జడ్జిమెంట్‌ను కేటీఆర్ ప్రశ్నించడం సరికాదని అన్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది బీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు. కేటీఆర్ కట్టుకథలు చెబుతున్నారని విమర్శించారు. ప్రభుత్వంపై పదేపదే ఆరోపణలు చేసే బీఆర్ఎస్ పార్టీ వరుసగా నాలుగు ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయిందని నిలదీశారు. అసెంబ్లీ, పార్లమెంట్, గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో వరుసగా ఓడిపోయారని అన్నారు. నిరంకుశానికి బ్రాండ్ అంబాసిడర్లు బీఆర్ఎస్ నాయకులు అని మంత్రి అన్నారు.

# నూతన వ్యవసాయ విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

**కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**






**హన్మకొండ జిల్లా/నడికుడ, 17 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లాలోని నడికూడ మండలంలోని కంఠత్మకూర్ గ్రామంలో వ్యవసాయ విద్యార్థులు నిర్వహించిన రైతు సదస్సు మరియు వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ విద్యార్థులు, శాస్త్రవేత్తలు మరియు రైతుల మధ్య వారధిగా నిలిచి నూతన వ్యవసాయ విజ్ఞానాన్ని రైతులకు చేరవేయాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయంలో జరుగుతున్న ఆధునిక మార్పులకు రైతులను సన్నద్ధం చేయాలని, వారికి అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని అన్నారు. రైతులకు ఆధునిక పద్ధతులను అర్థమయ్యే విధంగా వివరించడంతో పాటు ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించడం అభినందనీయమని తెలిపారు. ప్రస్తుతం వరి, మొక్కజొన్న, మిరప పంటల కోతలు కొనసాగుతున్న నేపథ్యంలో, మార్కెటింగ్ విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు. తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఏ. విజయ్ భాస్కర్ మాట్లాడుతూ, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించేందుకు నేల ఆరోగ్యాన్ని కాపాడడం ముఖ్యమని పేర్కొన్నారు. ఎరువుల వినియోగంలో మితి పాటించాలని, సేంద్రీయ వ్యవసాయం, పచ్చిరొట్ట ఎరువుల వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు. కూలీల కొరతను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ యాంత్రికరణను అవలంబించాలని తెలిపారు. అలాగే వరి పంటలో అగ్గి తెగులు, గింజ మచ్చ తెగులు నివారణ, మొక్కజొన్నలో ఎండు తెగులు తట్టుకునే రకాల ఎంపిక, మిరప పంటలో కోత అనంతర నిర్వహణపై వివరించారు. విత్తన శుద్ధి ప్రాముఖ్యతను కూడా తెలియజేశారు. జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ మాట్లాడుతూ, శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. జిల్లా ఉద్యాన అధికారి అనసూయ ఉద్యాన శాఖ అందిస్తున్న రాయితీలు, ఆయిల్ పామ్ సాగు ప్రయోజనాలను వివరించారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ వి. రవీంద్ర నాయక్ విద్యార్థులు నిర్వహించిన సదస్సును, ప్రదర్శించిన నమూనాలను అభినందించారు. గ్రామ సర్పంచ్ తిరుపతి, ఉప సర్పంచ్ కుమారస్వామి కార్యక్రమ నిర్వహణకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతులు తమ అనుభవాలను పంచుకోగా, రైతులు తమ సందేహాలను శాస్త్రవేత్తలను అడిగి నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అధ్యాపకులు, కృషి విజ్ఞాన కేంద్రం మామునూర్ శాస్త్రవేత్తలు, జిల్లా మరియు మండల స్థాయి అధికారులు, రూరల్ అగ్రికల్చరల్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ ప్రోగ్రామ్ విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

## అడిగిన వెంటనే స్పందించి మసీద్ కు కాంపౌండ్ వాల్ శాన్షన్ చేసిన మంత్రి సీతక్కకు ధన్యవాదములు తెలిపిన గ్రామ ప్రజలు

**మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ముస్లిం సోదరిమణులు**



**మంగపేట మార్చి 17: జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలం డోమెడా గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి సూచనల మేరకు, ఈరోజు మంగపేట మండలం లోని దొమేడా గ్రామంలోనీ మసీద్ కు చుట్టూ ప్రహరీ గోడా కావాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి ఉ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క తెలియజేసిన వెంటనే స్పందించి 6 లక్షల రూపాయలతో కాంపౌండ్ వాల్ శాంక్షన్ చేయగా ఈరోజు నిర్మాణ పనులను మత పెద్దలు మొల్ సాహెబ్ కాంగ్రెస్ పార్టీ నాయకులచే ప్రారంభించారు అనంతరం మంత్రి సీతక్క చిత్ర పఠనికి పాలాభిషేకం చేసిన ముస్లిం సోదరిమనులు అదేవిధంగా రంజాన్ పండుగ సందర్బంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిం లకు ఇది చాలా పవిత్రమైన నేలగా వారు భావిస్తారు ఈ సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వంచే ముస్లిం కుటుంబాలకు తోఫా కిట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పంపగా కాంగ్రెస్ పార్టీ నాయకులచే వారికి అందించడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, మాజీ ప్యాక్స్ చైర్మన్ తోట రమేష్,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు,మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సంబశివారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలన్న,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ పల్నాటి సంతోష్, మాజీ ఎంపీటీసీ కొమరం సారయ్య, గ్రామ అధ్యక్షులు సప్పిడి వెంకటేశ్వర్లు, మహ్మద్ ఆశీ, అచ్చులు, కొమరం కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## పద్మాక్షి హాస్టల్ విషాదం

**శ్రీవిద్య మృతి పై సమగ్ర విచారణకు డిమాండ్**

**హన్మకొండ, 17 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**



కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని పద్మాక్షి లేడీస్ హాస్టల్‌లో శ్రీవిద్య అనే విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడటం తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాకతీయ యూనివర్సిటీ రజక విద్యార్థి సంఘం ఇన్చార్జి కోరపల్లి రాజేష్ డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన శ్రీవిద్య కేయూలో ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ కోర్సులో రెండో సంవత్సరం చదువుతోంది. పద్మాక్షి హాస్టల్ బి-బ్లాక్‌లో నివసిస్తున్న ఆమెకు అదే హాస్టల్‌లోని కొంతమంది సీనియర్ విద్యార్థినులతో ఒక విషయంలో వివాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. ఈ వివాదం క్రమంలో సీనియర్లు శ్రీవిద్యపై దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అనంతరం సీనియర్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో హాస్టల్‌కు చేరుకున్న పోలీసులు విద్యార్థుల మధ్య సయోధ్య కుదిర్చినట్లు తెలిసింది. ఈ ఘటన తర్వాత శ్రీవిద్యను ఆమె తల్లిదండ్రులు ఇంటికి తీసుకెళ్లారు. అయితే, చికిత్స పొందుతూ శ్రీవిద్య మృతి చెందడం మరింత విషాదాన్ని కలిగించింది. ఈ నెలలోనే రెండు సార్లు ఆత్మహత్యాయత్నం చేసిన నేపథ్యంలో, ఆమెను ఈ పరిస్థితికి నెట్టిన అసలు కారణాలు ఏమిటి, ఈ ఘటన వెనుక ఎవరి ప్రమేయం ఉందన్న దానిపై లోతైన దర్యాప్తు జరపాలని కోరపల్లి రాజేష్ డిమాండ్ చేశారు. అలాగే, శ్రీవిద్య కుటుంబానికి కాకతీయ యూనివర్సిటీ అధికారులు తక్షణ ఆర్థిక సాయం అందించి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# పర్వతగిరిలో అదనపు కలెక్టర్ తనిఖీలు

**హాస్పిటల్, తహసీల్దార్ కార్యాలయం, గురుకుల పాఠశాలలో పరిశీలన**
**లోపాలపై అధికారులకు ఆదేశాలు**






**జై భీమ్ న్యూస్ /పర్వతగిరి**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి పర్వతగిరి మండల కేంద్రంలో మంగళవారం పలు ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేశారు. మొదట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆమె, అక్కడ నిర్వహిస్తున్న స్పెషలిస్టు వైద్య శిబిరాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. రోగులను నిపుణుల వద్దకు పంపేముందు వారి వివరాలను మెడికల్ ఆఫీసర్లు సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. వ్యాక్సినేషన్ గది సహా హాస్పిటల్‌లోని వివిధ విభాగాలను పరిశీలించారు. హాస్పిటల్‌లోని మరుగుదొడ్లలో నీటి సదుపాయం లేకపోవడంపై మెడికల్ ఆఫీసర్లపై ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే మరమ్మత్తులు చేయాలని జిల్లా వైద్యాధికారికి ఆదేశించారు. అలాగే హాస్పిటల్‌లో అక్రమంగా వినియోగిస్తున్న విద్యుత్ కనెక్షన్‌ను తొలగించి సంబంధితులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఏడీఈకు సూచించారు. హాస్పిటల్ ఆవరణంలో వాహనాలు పార్కింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్, భూ భారతి మరియు ధరణి దరఖాస్తుల పరిష్కారం, రికార్డుల నిర్వహణ, కార్యాలయ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.భూ భారతీ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని, తప్పుడు నివేదికలు ఇస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. తరువాత సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించిన ఆమె తరగతి గదులు, భోజనశాల, వంటగది, స్టోర్ రూమ్‌లు, హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. వంటశాల పక్కన మురుగు నీరు నిల్వ ఉండటంతో వెంటనే శుభ్రం చేయాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం చేసి పాఠశాలలో వసతుల గురించి తెలుసుకున్నారు. ఈ తనిఖీలలో స్థానిక తహసీల్దార్ వెంకటస్వామి, ఆర్ఐ భారతి , ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బోధన-అభ్యసన మేళా” ప్రారంభించిన వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి

**(కేయూ జై భీమ్ న్యూస్)**

“బోధనకు ఆధునిక సొబగులు అద్దాలి” - కేయూ ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి - శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆధునిక యుగంలో బోధనా పద్ధతులను కూడా సమయానుకూలంగా మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కాకతీయ విశ్వవిద్యాలయ విద్యా కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ నల్లాని శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించిన “బోధన-అభ్యసన మేళా”లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ, గత బోధన పద్ధతులతో పోల్చితే నేటి సాంకేతిక పరిజ్ఞానం బోధనలో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చిందన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఆధునిక బోధనా విధానాలను అవలంబించాలని సూచించారు. కృత్యాధార ( ఆక్టివిటీ బేస్డ్ ) బోధన పద్ధతులు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల స్థాయిల్లో విద్యార్థుల అవగాహనను మెరుగుపరుస్తాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థి-కేంద్రిత బోధన ద్వారా నేర్చుకునే ప్రక్రియ మరింత ప్రభావవంతమవుతుందని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య వల్లూరి రామచంద్రం మాట్లాడుతూ, నేటి చాత్రోపాధ్యాయులే రేపటి ఉపాధ్యాయులుగా మారి సమాజానికి ఉపయోగకరమైన విద్యను అందించే బాధ్యత వహిస్తారని అన్నారు. విద్యా కళాశాలలు మంచి ఉపాధ్యాయులను తయారు చేసే కేంద్రాలుగా నిలుస్తున్నాయని, అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బి.ఎడ్, ఎం.ఎడ్ విద్యార్థులు వివిధ సబ్జెక్టుల వారీగా మెథడాలజీ ఆధారిత ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రం, తెలుగు, ఆంగ్లం, సైకాలజీ తదితర విభాగాల్లో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ ప్రదర్శనలకు ఆయా విభాగాల అధ్యాపకులు మార్గదర్శకత్వం వహించారు. అత్యుత్తమ ప్రదర్శనలను ఎంపిక చేసేందుకు జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస స్వామి, జె. దయాకర్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ప్రదర్శనలను పరిశీలించిన ఉపకులపతి విద్యార్థులు, అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యావిభాగం డీన్ ఆచార్య నీలం రామనాథ్ కిషన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ కోలా శంకర్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ కె. వేణుమాధవ్, డాక్టర్ బండి వేణు, డాక్టర్ షమీమ్ సుల్తానా, డాక్టర్ ఎస్.ఎస్. స్వర్ణలత, డాక్టర్ డి. కళ్యాణి, జి. అపర్ణ దేవి, డాక్టర్ మాణిక్యం, పి. శ్రీదేవి, ఎం. మనోహర్, ఆర్. సురేష్, బి. సునీత, ఏ. లావణ్య, కె. శ్రీనివాస్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.





# హాసనపర్తిలో మెగా ఉచిత మెడికల్ క్యాంప్

**ప్రజలకు అరుదైన అవకాశం**

**మండల వైద్యరోగ్యాశాఖాధికారి రామకృష్ణ భార్గవ్**

**హన్మకొండ, 17 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**




హనుమకొండ జిల్లా హాసన్ పర్తి ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మార్చి 18, 2026 (బుధవారం) నాడు హాసనపర్తి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీ.హెచ్.సీ)లో మెగా ఉచిత మెడికల్ క్యాంప్‌ను ఘనంగా నిర్వహించనున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ మెడికల్ క్యాంప్‌లో వివిధ వైద్య విభాగాలకు చెందిన అనుభవజ్ఞులైన నిపుణులైన డాక్టర్లు పాల్గొని రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించనున్నారు. ముఖ్యంగా స్త్రీల ఆరోగ్య సమస్యల కోసం ఓబిజి నిపుణులు, చిన్నారుల ఆరోగ్యానికి పీడియాట్రిషియన్‌లు, ఎముకల సంబంధిత సమస్యల కోసం ఆర్థోపెడిక్ వైద్యులు, కంటి సమస్యల కోసం ఆప్తల్మాలజిస్టులు, సాధారణ ఆరోగ్య పరీక్షల కోసం జనరల్ ఫిజీషియన్స్, అలాగే దంత సమస్యల కోసం డెంటిస్ట్‌లు అందుబాటులో ఉంటారు. ఈ క్యాంప్ ద్వారా మహిళలు, పిల్లలు, వృద్ధులు సహా అన్ని వర్గాల ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను నిపుణుల వద్ద ఉచితంగా పరీక్షించించుకునే అవకాశం కలుగుతుంది. రోగుల ఆరోగ్య పరిస్థితిని బట్టి అవసరమైన మందులు, చికిత్సలపై వైద్యులు సలహాలు అందించనున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు తక్కువగా ఉన్న నేపథ్యంలో ఇలాంటి క్యాంప్‌లు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరం హాసనపర్తి మండల కార్యాలయం పక్కన ఉన్న ప్రభుత్వ ధవాఖానలో నిర్వహించబడుతుంది. ప్రజలందరూ ఈ సదావకాశాన్ని వినియోగించుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యారోగ్యాశాఖాధికారి డాక్టర్ రామకృష్ణ భార్గవ్ మాట్లాడుతూ, “ప్రజల ఆరోగ్యమే మా ప్రాధాన్యం. అందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం కోసం ఇలాంటి మెగా క్యాంప్‌లు నిర్వహిస్తున్నాం. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ ఆరోగ్యాన్ని పరీక్షించించుకోవాలి” అని కోరారు. ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ మెగా ఉచిత మెడికల్ క్యాంప్ విజయవంతం కావాలని ఆశిస్తూ, ఎక్కువ సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని అధికారులు పిలుపునిచ్చారు.

# మెడికల్ సమస్యలపై వరంగల్‌లో టీ.ఎం.ఎస్.ఆర్.యూ భారీ ర్యాలీ




**వరంగల్, 17 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

మెడికల్ రంగంలో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటివ్స్ యూనియన్ (టీ.ఎం.ఎస్.ఆర్.యూ) ఆధ్వర్యంలో వరంగల్ నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో యూనియన్ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ ఆందోళన వ్యక్తం చేశారు. మందుల ధరలు తగ్గించాలి, మందులు మరియు వైద్య పరికరాలపై విధిస్తున్న జీఎస్టీని పూర్తిగా ఎత్తివేయాలి, నకిలీ మరియు నాసిరకం మందుల తయారీ, విక్రయాలను కట్టడి చేయాలనే ప్రధాన డిమాండ్లతో ఈ ర్యాలీ కొనసాగింది. ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధీర్ మాట్లాడుతూ, “ప్రజల ఆరోగ్యాన్ని కార్పొరేట్ లాభాల కోసం త్యాగం చేసే విధానాలను మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. సాధారణ ప్రజలకు అందుబాటులో, నాణ్యమైన వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత” అని పేర్కొన్నారు. ఆయన మరింతగా మాట్లాడుతూ, మందుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. నకిలీ మందులు మార్కెట్‌లో విస్తరిస్తున్నాయి. ఇవి ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, మందుల ధరలను తక్షణమే తగ్గించాలని, నకిలీ మందుల తయారీ మరియు అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, వైద్య పరికరాలు మరియు మందులపై విధిస్తున్న జీఎస్టీని పూర్తిగా ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్య హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని టీ.ఎం.ఎస్.ఆర్.యూ తరఫున స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు వినయ్ కుమార్, రాష్ట్ర నాయకులు రాజ్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొని యూనియన్ సభ్యులతో కలిసి నినాదాలు చేశారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న కార్యకర్తలు ప్రభుత్వ విధానాలపై తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు.

# రైల్వేలో లోకో పైలట్ ఉద్యోగాలు



**(ఢిల్లీ జై భీమ్ న్యూస్)**

రైల్వేలో 11,127 అసిస్టెంట్ లోకో పైలట్ ఉద్యోగాల భర్తీకి షార్ట్ నోటిఫికేషన్ వెలువడింది. మే 15 నుంచి జూన్ 14 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. టెన్త్, సంబంధిత విభాగంలో (ఐ టీ ఐ /డిప్లొమా )ఉత్తీర్ణత, 18-30 ఏళ్ల వయసున్న వారు అర్హులు. రిజర్వేషన్ను బట్టి ఏజ్లో సడలింపు ఉంటుంది. సీబీటీ 1, సీబీటీ 2, సీబ్యాట్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఎంపిక చేస్తార్ను

# వీధికుక్క కాటు బాధితుడు 15 నెలల అనంతరం మృతి

**రూ.50 లక్షల ఖర్చు చేసినా ఫలితం లేకపోయింది**

**జగిత్యాల జిల్లా, 17 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**



వెల్గటూరు మండలం కోటిలింగాల గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. వీధికుక్క కాటుకు గురైన ఎనిమిదేళ్ల బాలుడు 15 నెలల పాటు మృత్యుతో పోరాడి చివరకు ప్రాణాలు కోల్పోవడం కుటుంబ సభ్యులను, గ్రామ ప్రజలను విషాదంలో ముంచెత్తింది. గ్రామానికి చెందిన శ్రీనివాస్--మాధవి దంపతుల కుమారుడు మణితేజ (8) 2024 డిసెంబర్ 26న ఇంటి బయట ఆడుకుంటున్న సమయంలో వీధికుక్క దాడికి గురయ్యాడు. వెంటనే తల్లిదండ్రులు సమీప ఆసుపత్రికి తీసుకెళ్లి అవసరమైన టీకాలు వేయించారు. అయితే ఇంటికి వచ్చిన కొద్దిసేపటికే బాలుడికి జ్వరం రావడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు జగిత్యాలలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు బాలుడి పరిస్థితి విషమంగా ఉందని గుర్తించి, మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించాలని సూచించారు. దీంతో బాలుడిని హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, వెన్నుముక నుండి మెదడుకు వెళ్లే నరం తీవ్రంగా దెబ్బతిన్నట్లు వైద్యులు నిర్ధారించారు. ఆ రోజునుండి బాలుడు కేవలం శరీర కదలికలు మాత్రమే ఉండగా, ఎలాంటి స్పృహ లేకుండా వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ వచ్చాడు. బాలుడి ప్రాణాలను కాపాడేందుకు తల్లిదండ్రులు తమకు చేతనైనంతగా ప్రయత్నించి, సుమారు రూ.50 లక్షలు ఖర్చు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. దాదాపు 15 నెలల పాటు మృత్యుతో పోరాడిన చిన్నారి మణితేజ చివరకు కన్నుమూయడంతో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపగా, వీధికుక్కల సమస్యపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కంటి ఆపరేషన్ చేసుకున్న ఎన్ఎస్పి జాతీయ నాయకులు ఇరుగు పగిడి మాదిగను పరామర్శించిన

**యం యస్ పి జిల్లా అధ్యక్షులు మడిపెల్లి శ్యాంబాబు మాదిగ**

**ములుగు జిల్లా గోవిందరావుపేట మార్చి 17 : జై భీమ్ న్యూస్**



ములుగు జిల్లా గోవిందరావు పేట గ్రామానికి చెందిన యం యస్ పి జాతీయ నాయకలు ఇరుగు పైడి మాదిగ ఇటీవల మధ్యకాలంలో కంటి ఆపరేషన్ చేయించుకుని రెస్టు తీసుకుంటున్న యం యస్ పి జాతీయ నాయకులు ఇరుగుపైడి మాదిగను పరామర్శించిన యం యస్ పి ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా నాయకులు తోకల రాంబాబు మాదిగ యం యస్ పి గోవిందరావుపేట మండల అధ్యక్షులు పసుల భద్రయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ పసర గ్రామ కమిటీ అధ్యక్షులు చుంచు యాకోబు మాదిగ విరందర్ కలసి ములుగు ఉద్యమకారుడు ఇరుగు పైడి మాదిగను మర్యాదపూర్వకంగ కలసి వారిని పరామర్శించినారు. మాదిగ జాతి కోసం కష్ట పడి జాతిని ములుగు జిల్లా వ్యాప్తంగా ఒక్క తాటికి తెచ్చి ఒకటి చేశారు అని మడిపెల్లి శ్యాంబాబు మాదిగ మాట్లాడినార్రు

# మానవ మేధస్సుకు మించినది లేదు”

**కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి**




**(కేయూ జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి “మానవ మేధస్సుకు మించినది మరేదీ లేదని” పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ జియాలజీ విభాగాధిపతి ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి అధ్యక్షతన, విశ్వవిద్యాలయ భౌతిక శాస్త్ర విభాగ సెమినార్ హాల్‌లో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు “రీసెంట్ అడ్వాన్స్ అండ్ ఛాలెంజ్ ఇన్ జాలోజి ” ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎర్త్ సైన్సెస్, లైఫ్ సైన్సెస్, నేచురల్ సైన్సెస్ సమాజ అభివృద్ధికి మూడు ప్రధాన స్థంభాలని పేర్కొన్నారు. సాంకేతికతను ఒక సాధనంగా (టూల్‌గా) వినియోగించుకోవాలని సూచించారు. (కృత్రిమ మేధస్సు) వల్ల జీవనం సులభతరమైనప్పటికీ, మానవ మేధస్సే అత్యున్నతమని స్పష్టం చేశారు. జియాలజీ రంగంలో శిక్షణ పొందిన నిపుణుల అవసరం విస్తృతంగా ఉందని తెలిపారు. టి-హబ్ ద్వారా విద్యార్థులకు అవసరమైన శిక్షణలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. సభాధ్యక్షులు ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి రెండు రోజుల జాతీయ సదస్సు పై సమగ్ర నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన ఆచార్య ఎం. ప్రశాంత్, ఆచార్య కే. నరేందర్ రెడ్డి, ఎన్ఐటీ విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎం. పాండురంగ రావు, డీన్ ఆచార్య జి. హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# నేనే పెద్ద ట్రెండింగ్ స్టార్: మల్లారెడ్డి

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఎక్కడున్నా తనదైన పంచ్ డైలాగులతో నవ్వులు పూయించే అలవాటున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి... నేడు బడ్జెట్ సమావేశాల వేళ కూడా అదే జోష్‌ను కొనసాగించారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో తనకున్న క్రేజ్ గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నాయి. “అసలు సోషల్ మీడియాను ప్రమోట్ చేస్తోంది నేనే.. ఇప్పుడు నేనే పెద్ద ట్రెండింగ్ స్టార్‌ను” అంటూ మల్లారెడ్డి నవ్వులు పూయించారు. ఇక సినిమాల్లో నటించే అవకాశం గురించి అడిగిన ప్రశ్నకు ఆయన అదిరిపోయే సమాధానం ఇచ్చారు. “నాకు ఒకరు సినిమా అవకాశం ఇవ్వడం ఏంటి..? నేనే ఒక పెద్ద స్టార్‌ను” అని అన్నారు. ఒకవేళ సినిమా చేయాలనిపిస్తే ఎవరి కోసమో వేచి చూడనని, అవసరమైతే తన సినిమాను తానే సొంతంగా తీస్తానని చెప్పారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# డ్రగ్స్ టెస్టులకు రేవంత్ రెడ్డి సిద్ధం

### కేసీఆర్, కేటీఆర్ వస్తారా?: మహేశ్ కుమార్ గౌడ్ సవాల్

హైదరాబాద్, జై భీమ్ న్యూస్




తెలంగాణ శాసనమండలి వేదికగా డ్రగ్స్ వ్యవహారంపై ఎమ్మెల్సీ, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో గంజాయి, కొకైన్ విచ్చలవిడిగా దొరకడానికి గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనే కారణమని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో బిస్కెట్లు, చాక్లెట్ల మాదిరి డ్రగ్స్ లభిస్తున్నాయని, కొందరు నాయకులు స్వయంగా డ్రగ్స్ వ్యాపారం చేయడం సిగ్గుచేటని మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. డ్రగ్ టెస్టులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని... మరి ప్రతిపక్ష నేత కేసీఆర్, కేటీఆర్ ముందుకు వస్తారా? అని ఆయన ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. "మీరు అంగీకరిస్తే రేపే ముహూర్తం పెడదాం, ముఖ్యమంత్రిని ఒప్పించే బాధ్యత నాది" అని సవాల్ చేశారు. ప్రజాప్రతినిధులందరూ పరీక్షలు చేయించుకుని సమాజానికి మంచి సందేశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ తరపున బీ-ఫామ్స్ అందుకున్న వారందరినీ తాము టెస్టులకు తీసుకువస్తామని, అదే ధైర్యం ఉంటే బీఆర్ఎస్ కూడా వారి సభ్యులను తీసుకురావాలని డిమాండ్ చేశారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో పట్టుబడింది మీ నాయకుడు కాదా? అని ప్రశ్నిస్తూ, డ్రగ్స్ మాటెత్తగానే బీఆర్ఎస్ నాయకుల పేర్లే ఎందుకు బయటకు వస్తున్నాయని నిలదీశారు. పదేళ్లలో రాష్ట్రంలో మాదకద్రవ్యాల సరఫరా విచ్చలవిడిగా జరిగిందని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడితే పార్టీ ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఈగల్ టీమ్'ను ఏర్పాటు చేసి పరిస్థితిని చక్కదిద్దుతున్నారని, గతంలో టెస్టులకు భయపడి పారిపోయిన వారు ఎవరో ప్రజలకు తెలుసని ఎద్దేవా చేశారు. ఒకవైపు పైలట్ రోహిత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ షోకాజ్ నోటీసు జారీ చేయడం, మరోవైపు మండలిలో మహేశ్ కుమార్ గౌడ్ విసిరిన ఈ 'డ్రగ్ టెస్ట్' ఛాలెంజ్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాలను ఒక్కసారిగా వేడెక్కించాయి.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారు: కేటీఆర్



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

దానం నాగేందర్ తమ పార్టీ టిక్కెట్‌పై ఎమ్మెల్యేగా గెలుపొంది, ఆ తర్వాత జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శాసనసభలో ఆయన పార్టీ ఫిరాయింపులపై మాట్లాడుతూ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసినప్పటికీ స్పీకర్ ఆయనకు అనుకూలంగా తీర్పు ఇచ్చారని అన్నారు. తీర్పు తప్పుగా ఉన్నప్పటికీ, తాము స్పీకర్‌ను గౌరవిస్తున్నామని అన్నారు. పార్టీ ఫిరాయింపులకు ఆజ్యం పోసిందే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తమ పార్టీ నాయకులపై దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, బాల్క సుమన్‌లపై దాడులు జరిగాయని, హరీశ్ రావు క్యాంపు కార్యాలయం, తన క్యాంపు కార్యాలయంపై కూడా దాడులు జరిగాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 67 వేల ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటోందని, కానీ ఇచ్చింది 11 వేల ఉద్యోగాలే అన్నారు. అధికారంలోకి వచ్చిన సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా చెప్పిన జాబ్ క్యాలెండర్ ఉత్తుత్తి క్యాలెండర్ అయిందని విమర్శించారు. ఏ గ్రామంలో అయినా సంపూర్ణ రుణమాఫీ అయినట్లు నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. ముఖ్యమంత్రి హార్వర్డ్ లో చాలా నేర్చుకున్నారని, ఆ ఖర్చును కూడా ప్రభుత్వమే భరించిందని ఎద్దేవా చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్సుమెంట్స్ ఎప్పుడు విడుదల చేస్తారని ప్రశ్నించారు. గట్టిగా అడిగితే బెదిరింపులు తప్ప ఏమీ లేదని అన్నారు. ఉచిత బస్సు పథకానికి తాము వ్యతిరేకం కాదని, కానీ బస్సులను పెంచాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఈ ప్రభుత్వం వచ్చాక ఒక్క ఇటుక పెట్టలేదు కానీ కూల్చివేతలు మాత్రం జరుగుతున్నాయని అన్నారు. శారదా పీఠానికి ఇచ్చిన భూములు కూడా వదలడం లేదని అన్నారు.

## జగ్గారెడ్డికి పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలి: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



తెలంగాణ పీసీసీ అధ్యక్ష పదవిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ లాబీల్లో ఆయన మాట్లాడుతూ, పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డిని పీసీసీ అధ్యక్షుడిగా చేయాలని వ్యాఖ్యానించారు. ఆయన ఎప్పుడూ ప్రజల్లో ఉండే మాస్ లీడర్ అని కితాబిచ్చారు. ఆయనకు పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పచెబితే కాంగ్రెస్ పార్టీకి 100 సీట్లు కచ్చితంగా వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. జగ్గారెడ్డి మరో పీజేఆర్ అని ప్రశంసించారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే ఆదుకుంటారని అన్నారు. ఇటీవల సంగారెడ్డిలో జరిగిన ఒక కార్యక్రమంలో కూడా జగ్గారెడ్డిపై మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ప్రశంసలు కురిపించారు. జగ్గారెడ్డి మానవత్వం ఉన్నమనిషి అని అన్నారు. ఆపదలో ఉన్నారని తెలిస్తే చాలు సహాయం అందిస్తారని అన్నారు.

# రవీంద్ర భారతిలో మాజీ ఎమ్మెల్యే

### మద్దికాయల ఓంకార్ గారి శత జయంతి వార్షికోత్సవం కార్యక్రమలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సీతక్క

### ఓంకార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రి సీతక్క

### ఉద్యమాల్లో, ఎమ్మెల్యేగా ఓంకార్ గారు చేసిన సేవలను గుర్తు చేసుకున్న మంత్రి సీతక్క

(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)



ఓంకార్ గారు ఉన్నత విలువలు కలిగిన వ్యక్తి ప్రజా ఉద్యమాల్లో ఆరితేరిన వ్యక్తి అండర్ గ్రౌండ్ లో, ఓవర్ గ్రౌండ్లో పనిచేసిన ఆయన అనుభవాలు అపారం ఓంకార్ గారిలాగే నేను తుపాకీ పెట్టాను ఆ తర్వాత ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యే అయ్యాను ఉద్యమాలు, క్రమశిక్షణ విలువలు ఆయన నుంచి నేర్చుకున్నాను నిరంతరం ప్రజల కోసం పరితపించిన ఓంకార్ లేని లోటు నర్సంపేటకే కాదు యావత్ తెలంగాణకు తీరని లోటు ఆరు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో ఏ శక్తులకు లొంగకుండా రాజకీయాలకు విలువలు అద్దిన రాజకీయ దురంధరుడు నిత్యం ప్రజల కోసం జీవించిన ఆదర్శప్రాయుడు ప్రజా సమస్యలపై చట్టసభలలో ప్రజా గల వినిపించిన నిస్వార్థ ప్రజా సేవకుడు అలాంటి ప్రజా నాయకుడి చరిత్ర భవిష్యత్ తరాలకు తెలియాల్సిన అవసరం ఉంది సురవరం ప్రతాపరెడ్డి, గద్దర్, అందెశ్రీ వంటి వారి చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియచెప్పుతున్నాం. అదే రీతిలో ఓంకారం రాష్ట్ర ప్రజలు గుర్తుంచుకునే విధంగా మా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ట్యాంకుబండు మీద ఓంకార్ గారి విగ్రహం ఏర్పాటు చేయాలి అన్న ఆయన అభిమానుల ఆకాంక్షను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్తాను ట్యాంక్ బండ్ మీద ఓంకార్ గారి విగ్రహం ఉండేలా నా వంతు సహాయ సహకారాలు అందజేస్తాను అమెరికా ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ మీద దాడి చేస్తున్నాయి. ఇరాన్ మీద దాడిని కూడా ఖండించలేని పరిస్థితుల్లో మన దేశ ప్రభుత్వం ఉంది ఒక దేశ అధినేతను చంపే హక్కు అమెరికాకి ఎవరు ఇచ్చారు. ఇప్పుడు మనం మాట్లాడకపోతే మన కోసం ఎవరూ మాట్లాడరు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అమెరికా యుద్ధోన్మాదాన్ని ఖండించాలి.

## ప్రజాపోరాటాలు విజయం సాధిస్తాయని దీని ద్వారా నిరూపితమైంది: కవిత




హైదరాబాద్, జై భీమ్ న్యూస్

ప్రజాపోరాటాలు విజయం సాధిస్తాయని ఖమ్మం జిల్లా వెలుగుమట్ల ఘటన ద్వారా నిరూపితమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. వెలుగుమట్లలో 750 మంది పేదల ఇళ్లను కూలగొట్టిన అరాచక కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ జాగృతి, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు విశారధన్ మహారాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన సంయుక్త పోరాటాల ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చిందని పేర్కొన్నారు. ఇళ్లు కోల్పోయిన వారిలో 411 మందికి పట్టాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రజా పోరాటాలు తప్పక విజయం సాధిస్తాయనే విషయం స్పష్టమైందని పేర్కొన్నారు. 750 మంది ఇళ్లు కూల్చివేసి కేవలం 411 మందికి మాత్రమే పట్టాలు ఇవ్వడంతో మిగతా బాధితుల్లో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. మిగిలిన వారిలో తమకు అన్యాయం జరిగిందనే భావన నెలకొందని అన్నారు. పట్టాల పంపిణీలో పారదర్శకత ఉండాలని, ప్రతి బాధితుడికి న్యాయం జరగాలనే లక్ష్యంగా వెలుగుమట్ల బాధితుల కోసం తాము నిజ నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేశామని అన్నారు. రిటైర్డ్ న్యాయమూర్తి నేతృత్వంలోని నిజ నిర్ధారణ కమిటీలో ఆర్మీ మాజీ అధికారి, ప్రొఫెసర్లు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టులు భాగస్వాములు అయ్యారని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగే వరకు ఈ కమిటీ ప్రభుత్వాన్ని నిలదీస్తుందని కవిత అన్నారు. ఈ నిజనిర్ధారణ కమిటీకి ప్రభుత్వం, అధికారులు పూర్తిగా సహకరించాలని ఆమె డిమాండ్ చేశారు.

## మంచు లక్ష్మి ఇంట సంబరాలు

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

ప్రముఖ నటి, నిర్మాత మంచు లక్ష్మి ఇంట సంబరాలు జరిగాయి. ఆమె ఏకైక కుమార్తె విద్యా నిర్వాణ ఓణీ వేడుక (హాఫ్ శారీ ఫంక్షన్) మార్చి 15న హైదరాబాద్‌లోని ఓ రిసార్టులో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ కార్యక్రమంలో కేవలం మంచు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే పాల్గొన్నారు. సాంప్రదాయ దుస్తుల్లో విద్యా నిర్వాణ ఎంతో ముద్దుగా, అందంగా కనిపిస్తోందంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఈ వేడుక గురించి మంచు లక్ష్మి స్పందిస్తూ, "నా కుమార్తె ఆశీర్వాద వేడుక ఇది. ఇంత అందమైన వేడుకను నిర్వహించడంలో నాకు సహాయపడిన నా డ్రీమ్ టీమ్‌కు కృతజ్ఞతలు" అని తన ఆనందాన్ని పంచుకున్నారు. దక్షిణ భారత సంప్రదాయంలో భాగంగా, బాలికలు యుక్తవయసులోకి అడుగుపెట్టడానికి గుర్తుగా ఈ ఓణీ వేడుకను నిర్వహిస్తారు. మంచు లక్ష్మి సరోగసి ద్వారా విద్యా నిర్వాణకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. విదేశాల్లో చదువుకుంటున్న విద్యా, చిన్న వయసులోనే చెస్ ట్రైనర్‌గా రికార్డులు సృష్టించింది. సినీ కుటుంబం నుంచి వచ్చినప్పటికీ, ఆమె ఇప్పటివరకు సినిమాల్లోకి రాలేదు. భవిష్యత్తులో నటిగా అడుగుపెడుతుందేమోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ఈ అమ్మాయిలు నిజం కాదు.. వారి ట్రాప్‌లో పడకండి: సజ్జనార్ హెచ్చరిక




హైదరాబాద్, జై భీమ్ న్యూస్

"మీరు ఒంటరిగా ఉంటున్నారా, ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని మాట్లాడుకోండి" అంటూ అమ్మాయిలు చెబుతున్నట్లుగా ఉన్న వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. యువత ఒంటరితనాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు హనీట్రాప్ చేస్తున్నారని, ఏఐ జనరేటెడ్ వీడియోల ద్వారా ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారని సూచించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా యువతకు సూచన చేశారు. "ఒంటరిగా ఉన్నారా? ఇంకెందుకు ఆలస్యం, ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి. అందమైన అమ్మాయిలు, ఆంటీలతో సరదాగా మాట్లాడండి. మీ రంగు, రూపంతో మాకు పనిలేదు" అంటూ సోషల్ మీడియాలో ఇబ్బడిముబ్బడిగా కనిపిస్తున్న ఈ యాడ్స్ వెనుక ఉన్నది తీయటి మాటలు కాదని, నిలువునా దోచేసే సైబర్ కేటుగాళ్ల ఉచ్చు అని పేర్కొన్నారు. ఈ వీడియోల్లో ఆకర్షణీయంగా కనిపిస్తున్న అమ్మాయిలు నిజం కాదని, అవన్నీ ఏఐ సాయంతో సృష్టించిన వీడియోలు అని తెలిపారు. మాయమాటలకు బుట్టలోపడి వారు సూచించిన యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకుంటే ముప్పు కొనితెచ్చుకున్నట్లేనని హెచ్చరించారు. ఆ లింక్ ద్వారా యాప్ డౌన్‌లోడ్ చేసుకోగానే, మీ ఫోన్‌లోని కాంటాక్ట్స్, గ్యాలరీ మొత్తం వారి అధీనంలోకి వెళ్లిపోతాయని అన్నారు. ఇక రాత్రిపూట సరదాగా మాట్లాడదామని వీడియో కాల్ చేస్తే అవతలి వైపు న్యూడ్ వీడియోలు ప్లే చేసి, స్క్రీన్‌పై ఉన్న మీ ముఖాన్ని రికార్డ్ చేస్తారని, ఆ తర్వాత దాన్ని మార్ఫింగ్ చేసి, మీ కాంటాక్ట్ లిస్ట్‌లోని బంధుమిత్రులకు పంపుతామంటూ బ్లాక్‌మెయిలింగ్ కు దిగుతారని హెచ్చరించారు. పరువు పోతుందన్న భయంతో వారు అడిగినంత ఇచ్చుకుంటూ పోతే మీ బ్యాంకు ఖాతాలు ఖాళీ అవ్వడం ఖాయమని సజ్జనార్ పేర్కొన్నారు. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి మోసపూరిత ప్రకటనలు ఇస్తున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆన్‌లైన్‌లో ఎవరూ మీకు ఊరికే స్నేహితులు కాబోరని, ఆ ఆకర్షణ వెనుక మీ డబ్బు, పరువు లాగేసే భారీ కుట్ర దాగి ఉందని గ్రహించాలని అన్నారు. క్షణికావేశంలో గుర్తుతెలియని ఫేక్ డేటింగ్, వీడియో కాలింగ్ యాప్స్ ఇన్‌స్టాల్ చేసుకుని జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. రాత్రి వేళల్లోనే ఈ యాడ్స్ దర్శనమిస్తున్నాయని... జాగ్రత్తగా ఉండండని యువతకు సూచన చేశారు. ఒకవేళ ఇప్పటికే ఎవరైనా ఇలాంటి సైబర్ వలలో చిక్కుకుంటే, పరువుపోతుందేమో అని భయపడవద్దని, వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయండి లేదా http://cybercrime.gov.in పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## హైదరాబాద్‌లో ఫార్మా కంపెనీ బస్సు బోల్తా.. 10 మందికి గాయాలు

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హైదరాబాద్ శివారు మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈరోజు ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ ప్రైవేట్ ఫార్మా కంపెనీకి చెందిన మినీ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న 10 మంది ఉద్యోగులకు స్వల్ప గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. లీ ఫార్మా కంపెనీకి చెందిన మినీ బస్సు ఈరోజు ఉదయం కూకట్‌పల్లి నుంచి 10 మంది ఉద్యోగులతో గడ్డపోతారంలోని కంపెనీకి బయలుదేరింది. మార్గమధ్యంలో బాచుపల్లి సమీపంలోని ఓ మలుపు వద్దకు రాగానే బస్సు అదుపుతప్పి పక్కకు బోల్తా పడింది. దీంతో బస్సులోని ఉద్యోగులందరూ గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉందని, ఎవరికీ ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# చావు "దెబ్బలే" చచ్చేలా చేశాయా







**మానసిక వేధింపులే మరణానికి దారి తీశాయి**
**కల్పితాలతో కదం తొక్కుతున్న అబద్ధాలు**
**బంగారాలాంటి చదువుల తల్లిని పొట్టన పెట్టుకున్నది ఎవరు**
**అసాంఘిక శక్తి అధిపత్యంలో ప్రాణాలు కోల్పోయిన శ్రీవిద్య ?**
**తట్టుకోలేని బాధను గుండెలో దాచుకోలేక ఆత్మహత్య చేసుకుంది**
**శ్రీవిద్య ఆత్మహత్యపై కాకతీయ యూనివర్సిటీలో ఉద్రిక్తత**
**విద్యార్థి సంఘాల ర్యాలీ, ధర్నా - కఠిన చర్యల కోసం డిమాండ్ : స్పందించిన వీసీ, రిజిస్ట్రార్లు**

**కాకతీయ యూనివర్సిటీ 17 / జై భీమ్ న్యూస్ :**

కదం తొక్కిన విద్యార్థుల పోరాటాలతో నైనా శ్రీవిద్య కుటుంబానికి న్యాయం జరగాలని కేయూ విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నాయి. మానసిక ఒత్తిడి మనిషి ప్రాణాలను బలిగొంటుందని తెలుపడానికి శ్రీవిద్య ఆత్మహత్య ప్రతి ఒక్కరిని కదిలించింది. శ్రీవిద్య ఆత్మహత్య వెనకాల అన్ని రకాల శక్తుల కలయిక ఉందన్నట్లుగా తల్లిదండ్రులు విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ఆరోపిస్తున్నారు. ఆత్మహత్యకు కారకులైన వ్యక్తులే శ్రీవిద్య మరణంపై దుష్ప్రచారాలను అసత్యపు ప్రచారాలను చేస్తున్నారని విద్యార్థి సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. చనిపోయిన అమ్మాయిపై తప్పుడు ప్రచారాలను మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతామని విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నాయి. దొంగతనం నింద మోపడంతో పాటు భౌతిక దాడి చేసి శ్రీవిద్య కుటుంబానికి తనను దోషిగాను దొంగగాను చెడుగాను చూపించాలని భయంకరమైన కుట్రలను సీనియర్ విద్యార్థులు అవలంబించారని అట్టి కుట్రల వెనుక దాగి ఉన్న "స్టూడెంట్ ఎఫైర్స్" అన్ని బయటకు రావాలని డిమాండ్ చేస్తూనే శ్రీవిద్య మరణం చాలామందిని కంటతడి పెట్టించిందని దోషులకు వాళ్లకు సహకరించిన వ్యక్తులకు శిక్ష పడే వరకు ఉద్యమాలను ఆపేది లేదని అధికారులు నిర్లక్ష్యం వహించినట్లయితే ప్రత్యక్ష పోరాటాలతో ప్రభుత్వాన్ని కదిలిస్తామంటూ హెచ్చరించారు. మంగళవారం జరిగిన విద్యార్థుల నిరసన ర్యాలీ ధర్నా ఉద్యమాల్లో భాగంగా కాకతీయ యూనివర్సిటీలో ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ చదువుతున్న విద్యార్థిని శ్రీవిద్య ఆత్మహత్య ఘటనపై క్యాంపస్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ఘటనపై నిరసన వ్యక్తం చేస్తూ వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, అనంతరం వీసీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, శ్రీవిద్య మరణానికి కారణమైన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. క్యాంపస్‌లో గత నెల రోజులుగా కొనసాగుతున్న ర్యాగింగ్ ఘటనలపై యూనివర్సిటీ యాజమాన్యం సరైన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ప్రత్యేకంగా, కెమిస్ట్రీ విభాగాధిపతి వాసుదేవరెడ్డిపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. ర్యాగింగ్ అంశాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడంతో పాటు ఇతర పరిపాలనా వ్యవహారాలపై మాత్రమే దృష్టి సారించారని విద్యార్థి సంఘాలు విమర్శించాయి. ఆయనను తక్షణమే డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ (డి ఓ) హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ (హెచ్ ఓడి) పదవుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో, శ్రీవిద్య కుటుంబానికి రూ. 1 కోటి నష్టపరిహారం చెల్లించాలని, అలాగే కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆందోళనకారులు కోరారు. క్యాంపస్‌లో భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు, ర్యాగింగ్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు భద్రత కల్పించేలా వైస్ చాన్సలర్ మరియు రిజిస్ట్రార్ తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో బొట్ల మనోహార్ (బి.యస్.ఫ్), మందా భాస్కర్ (ఎమ్.యస్.ఫ్), మందా నరేష్ (ఏ.బి.యస్.ఫ్), అశోక్ నాయక్ (సేవాలాల్ సేన) తదితర విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా విద్యార్థి నాయకులు డా. గుండేటి సుమన్, అర్జున్ రెడ్డి, కుమ్మరి శ్రీనాథ్, మారేపల్లి రానా ప్రతాప్, ఆరేపల్లి తిలక్, అడ్డూరి గణేష్ తదితరులు తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. ఈ ఘటన నేపథ్యంలో క్యాంపస్‌లో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేయగా, పరిస్థితిని అదుపులో ఉంచేందుకు పోలీసులు మోహరించారు. శ్రీవిద్య ఆత్మహత్య కేసు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. విద్యార్థి సంఘాలు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశాయి.

# సంజయ్ కుమార్ నాకు ఆఫర్ ఇవ్వడమేమిటి..

**ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను: జీవన్ రెడ్డి**

**జగిత్యాల, జై భీమ్ న్యూస్**



జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అసలు ఏ పార్టీలో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి ప్రశ్నించారు. తనతో కలిసి పనిచేసేందుకు సిద్ధమని అంటున్నారని, ఆయన బీఆర్ఎస్‌లో ఉన్నారని, తాను కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు ఎలా అంటారని నిలదీశారు. సంజయ్ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారని స్పీకర్ చెప్పారని, కాంగ్రెస్‌లో పనిచేసేందుకు తనతో కలిసి వస్తానని సంజయ్ చెబుతున్నారని, నాకు ఆఫర్ ఇచ్చేందుకు ఆయన ఎవరని ప్రశ్నించారు. నేను పార్టీ మారుతానని సంజయ్‌కి ఏమైనా చెప్పానా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను ఏ పార్టీలో ఉన్నానో సంజయ్ కుమార్‌కు తెలియడం లేదా అని ఎద్దేవా చేశారు. అసలు తనకు పార్టీ వీడాలనే ఆలోచన కల్పించింది సంజయ్ కుమార్ కాదా అని అన్నారు. గతంలో కేసీఆర్‌తోనూ తాను కలిసి పనిచేశానని, కానీ సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమేమిటని ప్రశ్నించారు. అసలు సంజయ్ కుమార్ ఏ పార్టీలో ఉన్నారో తెలియదు కానీ ఆయనతో కలిసి ఎలా పనిచేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీతో నాలుగు దశాబ్దాల అనుబంధం తెంచుకోవడం మామూలు విషయం కాదని అన్నారు. సంజయ్ చేసేదంత చేస్తూ శ్రీరంగ నీతులు చెబుతున్నారని విమర్శించారు. ఆయన మాట్లాడే మాటలు వింటుంటే ఆశ్చర్యం వేస్తోందని అన్నారు. అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి, ప్రభుత్వంతో కలిసి పని చేస్తానని సంజయ్ కుమార్ చెబుతున్నారని, అందులో తప్పులేదని, కానీ కాంగ్రెస్ వ్యవహారాల్లో జోక్యం ఎందుకు చేసుకుంటున్నారో చెప్పాలని నిలదీశారు. 20 నెలలుగా సంజయ్ కుమార్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమిటో అర్థం కావడం లేదని అన్నారు. పార్టీ మార్పు అంశం గురించి మాట్లాడుతూ, తాను ఏ నిర్ణయం తీసుకున్నా రాజ్యాంగబద్ధంగా తీసుకుంటానని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని, అలాగే కొనసాగాలని భావిస్తున్నానని తెలిపారు. కానీ ఈ బంధం తెగిపోతే ఎవరేం చేయగలరని అన్నారు. కానీ ఎక్కడ ఉన్నా అంకితభావంతో పనిచేస్తానని అన్నారు.

# జీవన్ రెడ్డి పార్టీ మార్పు అంశం.. పార్టీ నేతలకు శ్రీధర్ బాబు కీలక సూచన

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



జగిత్యాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి వ్యవహారంపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. జీవన్ రెడ్డి చాలా సీనియర్ నాయకుడని, అలాంటి వ్యక్తితో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నేరుగా మాట్లాడాలని అన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. జీవన్ రెడ్డి ఎపిసోడ్‌లో టీపీసీసీ చీఫ్ బాధ్యత తీసుకోవాలని అన్నారు. జీవన్ రెడ్డి తమ సీనియర్ నాయకుడని, తన తండ్రి సమకాలీకుడని తెలిపారు. పార్టీ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు కూడా ఆయన కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేశారని అన్నారు. అలాంటి నాయకుడు గురించి పార్టీ సీరియస్‌గా ఆలోచించాలని అభిప్రాయపడ్డారు. పార్టీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా జోక్యం చేసుకోవాలని కోరారు. ఎవరికో చెప్పి మాట్లాడిస్తామంటే కుదరదని స్పష్టం చేశారు. ఆయనతో స్నేహం ఉండటం వేరని, కానీ పార్టీ మారే అంశంపై చొరవ తీసుకోవాల్సింది పార్టీ అధ్యక్షుడే అని అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడి ఎంపిక అంశంపై కూడా ఆయన స్పందించారు. పీసీసీ అధ్యక్షుడిగా ఎవరిని నియమించాలనేది ఏఐసీసీ చూసుకుంటుందని శ్రీధర్ బాబు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా జగ్గారెడ్డి పేరును ప్రస్తావించడంపై స్పందిస్తూ, ఆయన కూడా చాలా సీనియర్ నాయకుడు అన్నారు. శ్రీధర్ బాబు ఇంకా మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా ఉన్నవాళ్లు మరో ఐదేళ్లు అధికారంలో ఉండాలని అనుకోవడంలో తప్పేముందని అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభకు రావాలని సూచించారు. పార్టీలో కోఆర్డినేషన్ కమిటి కొత్తేమీ కాదని, కోఆర్డినేషన్ కోసమే దానిని వేస్తారని అన్నారు.

# మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసు.. సిట్ ఏర్పాటు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసు దర్యాప్తునకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. సీపీ సుధీర్ బాబు పర్యవేక్షణలో తొమ్మిది మంది అధికారులతో సిట్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేత, తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌లో ఇటీవల మద్యం పార్టీ తీవ్ర కలకలం రేపింది. శనివారం రాత్రి నిర్వహించిన ఈ వేడుకలో డ్రగ్స్ వినియోగిస్తున్నారనే సమాచారం రావడంతో ఈగల్ పోలీసులు ఆకస్మిక దాడులు చేశారు. 11 మందిని పరీక్షించగా ఇందులో ఆరుగురికి పాజిటివ్ వచ్చింది. డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయిన వారిలో ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్, పైలట్ రోహిత్ రెడ్డి ఉన్నారు. పోలీసులు సోదాలకు వెళ్లిన సమయంలో నమిత్ శర్మ అనే వ్యక్తి వారి పైకి కాల్పులు జరిపాడు. దీనికి సంబంధించి పోలీసులు కేసు నమోదు చేశారు. మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో 11 మందిపై కేసు నమోదు చేశారు. పైలట్ రోహిత్ రెడ్డిని ప్రధాన నిందితుడిగా పేర్కొన్నారు. పైలట్ రోహిత్ రెడ్డి ఆదేశాలతోనే నమిత్ శర్మ కాల్పులు జరిపినట్లు అభియోగాలు నమోదు చేశారు. పైలట్ రోహిత్ రెడ్డితో పాటు ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు, ఎనిమిది మందికి స్టేషన్ బెయిల్ ఇచ్చారు. రోహిత్ రెడ్డి, రితేశ్ రెడ్డి, నమిత్ శర్మలను జడ్జి ముందు ప్రవేశపెట్టగా 14 రోజుల రిమాండ్ విధించారు. దీనితో వారిని చంచల్‌గూడ జైలుకు తరలించారు.




# మహిళలపై కేటీఆర్‌కు చిన్నచూపు: మంత్రి సీతక్క

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతున్న వేళ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీరును మంత్రి సీతక్క తీవ్రంగా తప్పుపట్టారు. మహిళల పట్ల కేటీఆర్‌కు చిన్నచూపు ఉందని, బయటి మహిళలైనా లేదా సొంత కుటుంబ సభ్యులైనా సరే.. వారిని ఎదగనివ్వాలనే ఆలోచన ఆయనకు లేదని చురకలంటించారు. ఉచిత బస్సు ప్రయాణంపై కేటీఆర్ గతంలో చేసిన సెటైర్లను, తప్పుడు ప్రచారాన్ని ఆమె ఈ సందర్భంగా ఎండగట్టారు. అసలు పదేళ్ల పాటు మంత్రిగా ఉండి మహిళల కోసం ఆయన ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు చెందిన 'అభయ హస్తం' నిధులను కూడా వాడుకుందని, మహిళా సంఘాలపై రూ. 3,000 కోట్ల భారం వేసి పోయిందని సీతక్క ఆరోపించారు. తాము శ్రీనిధి ద్వారా వడ్డీ లేని రుణాలు ఇస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. మరోవైపు మంత్రి శ్రీధర్ బాబు కూడా కేటీఆర్ పై మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు గోబెల్స్ ప్రచారంలో ప్రపంచంలోనే అందరికంటే ముందుంటారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకపోతే మీరు ఎక్కడ ఉండేవారో ఆత్మపరిశీలన చేసుకోవాలని ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ హయాంలో పావలా వడ్డీ పథకం కూడా సరిగ్గా ఇవ్వలేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులపై హేళనగా మాట్లాడటం సరికాదని హితవు పలికారు.


# హైదరాబాద్‌లో రూ.1,650 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా




**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ నగరంలో వేర్వేరు ప్రాంతాల్లో రూ. 1,650 కోట్ల విలువైన 11 ఎకరాల భూమిని హైడ్రా కాపాడింది. ఇందులో 2 ఎకరాలు పార్కు కోసం, 5 ఎకరాలు శ్మశాన వాటిక కోసం, 4 ఎకరాల డంప్ యార్డుకు చెందినదిగా ఉంది. రంగరెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ విలేజ్‌లోని సెంట్రల్ పార్కు కాలనీలో పార్కు కోసం 2 ఎకరాలు కేటాయించారు. సర్వే నంబరు 110/1 లో 148 ప్లాట్లతో 16 ఎకరాల మేర సెంట్రల్ పార్కు కాలనీ ఫేజ్-1 పేరుతో 1998లో లే ఔట్ వేశారు. ఇందులో 2 ఎకరాలను పార్కు కోసం కేటాయించగా, మున్సిపల్ అధికారులు పార్కు స్థలంగా హద్దులు నిర్ధారించి ప్రహరీ కూడా నిర్మించారు. పార్కు కోసం కేటాయించిన భూమి తమదంటూ కొంతమంది ఆక్రమించే ప్రయత్నం చేశారు. హైడ్రా ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులతో కలసి హైడ్రా క్షేత్రస్థాయిలో పరిశీలించింది. 2 ఎకరాల పార్కు స్థలంగా నిర్ధారించింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం పార్కులో తాత్కలికంగా వేసిన షెడ్డులను తొలగించింది. 2 ఎకరాల పార్కు స్థలం చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. పార్కు స్థలంగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. ప్రగతినగర్‌లోని అంబీర్ చెరువుకు ఆనుకుని ఉన్న 5 ఎకరాల శ్మశానవాటిక, పక్కనే ఉన్న 4 ఎకరాల డంపింగ్ యార్డు ఆక్రమణలకు గురౌతున్నాయనే ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టింది. రెవెన్యూ, జీహెచ్ ఎంసీ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో విచారించింది. కూకట్‌పల్లి మండలంలోని బాగామేరి విలేజ్ సర్వే నంబరు 103లో ఉన్న ఈ భూమిని శ్మశానవాటికకు, చెత్త డంపింగ్ యార్డుకు కేటాయించిందిగా నిర్ధారించుకుంది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు 9 ఎకరాల భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. 5 ఎకరాలలో శ్మశాన వాటిక స్థలంగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. ఆ పక్కనే ఉన్న 4 ఎకరాల్లో ప్రభుత్వ స్థలంగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE








# పవన్ కోసం కథ కూడా వినలేదు.. పదేళ్ల నా కల నెరవేరింది: రాశీ ఖన్నా

పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌తో కలిసి నటించాలన్న తన చిరకాల స్వప్నం 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంతో నెరవేరిందని ప్రముఖ నటి రాశీ ఖన్నా అన్నారు. గ్లామర్ పాత్రలతో పాటు నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకుంటూ దశాబ్ద కాలంగా టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఆమె, ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో పలు ఆసక్తికర విశేషాలను మీడియాతో పంచుకున్నారు. హరీశ్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. "నా తొలి చిత్రం చేస్తున్నప్పటి నుంచే పవన్ కల్యాణ్ గారి స్టార్‌డమ్, పవనిజం గురించి ఎంతో విన్నాను. ఆయనతో ఒక్క సినిమా అయినా చేయాలని అప్పటినుంచే అనుకున్నాను. అందుకే హరీశ్ శంకర్ గారు ఈ అవకాశం ఇవ్వగానే, కథ కూడా వినకుండానే వెంటనే ఓకే చెప్పేశాను" అని రాశీ ఖన్నా తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్‌తో పనిచేయాలనే కోరికతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఈ సినిమా కోసం తాను ఎంతో కష్టపడ్డానని రాశీ తెలిపారు. పవన్ కల్యాణ్ గారి బిజీ షెడ్యూల్స్ కారణంగా తన డేట్స్‌ను సర్దుబాటు చేసుకున్నానని, కొన్నిసార్లు పగలు, రాత్రి తేడా లేకుండా 24 గంటల పాటు కూడా పనిచేశానని గుర్తుచేసుకున్నారు. ఈ చిత్రంలో తాను 'శ్లోక' అనే ఆధునిక యువతి పాత్రలో కనిపిస్తానని, తనపై చిత్రీకరించిన ఒక మాస్ పాట అభిమానులను ఉర్రూతలూగిస్తుందని ఆమె వివరించారు. 'గబ్బర్ సింగ్' తరహాలోనే 'ఉస్తాద్ భగత్ సింగ్' కూడా పక్కా మాస్ ఎంటర్‌టైనర్‌గా, అదే సమయంలో మంచి కుటుంబ కథాంశంతో అలరిస్తుందని రాశీ ధీమా వ్యక్తం చేశారు. ఈ సినిమాతో ప్రేక్షకులు మళ్లీ 'వింటేజ్ పవన్ కల్యాణ్'ను తెరపై చూస్తారని ఆమె అన్నారు. శ్రీలీల మరో కథానాయికగా నటించిన ఈ చిత్రం ఈ నెల 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. 2014లో 'ఊహలు గుసగుసలాడే' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన రాశీ ఖన్నా, తొలి చిత్రంతోనే విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ఆ తర్వాత 'బెంగాల్ టైగర్', 'సుప్రీమ్', 'జై లవ కుశ', 'తొలిప్రేమ' వంటి విజయవంతమైన చిత్రాలతో అగ్ర కథానాయికగా ఎదిగారు. కేవలం తెలుగులోనే కాకుండా తమిళ, హిందీ చిత్ర పరిశ్రమల్లోనూ నటిస్తూ తన కెరీర్‌ను విజయవంతంగా కొనసాగిస్తున్నారు.

# విడుదలకు ముందే ఓవర్సీస్‌లో 'ఉస్తాద్ భగత్ సింగ్' వసూళ్ల మోత




పవర్ స్టార్ పవన్ కల్యాణ్, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' విడుదలకు కేవలం రెండు రోజులే మిగిలి ఉంది. సినిమాపై ఇప్పటికే అంచనాలు ఆకాశాన్ని అంటుతుండగా, విడుదలకు ముందు వస్తున్న అప్‌డేట్లు అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతున్నాయి. ముఖ్యంగా ఓవర్సీస్ మార్కెట్‌లో ఈ చిత్రం సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. నార్త్ అమెరికాలో ప్రీమియర్ షోలకు ఇంకా సమయం ఉండగానే, అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారా ఏకంగా 250ఖ డాలర్ల (సుమారు రూ. 2.31 కోట్లు) మార్క్‌ను దాటేసింది. ఈ ట్రెండ్ చూస్తుంటే ప్రీమియర్లతోనే భారీ వసూళ్లు ఖాయమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. మరోవైపు దర్శకుడు హరీశ్ శంకర్ సినిమా ఫైనల్ అవుట్‌పుట్‌పై పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ... "సినిమా ఫైనల్ వెర్షన్ చూశాను. చాలా సంతోషంగా ఉంది. అభిమానులకు కావాల్సిన మాస్ ఎంటర్‌టైన్‌మెంట్ కచ్చితంగా లభిస్తుంది" అని ధీమా వ్యక్తం చేశారు. ఆయన మాటలు సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. పవన్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. సినిమాలో పవన్ మాస్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనుండగా, కీలక పాత్రల్లో పార్థిబన్, గౌతమి, రావు రమేశ్ వంటి ప్రముఖ నటులు నటిస్తున్నారు. సినిమాకు సంగీతం మరో ప్రధాన బలంగా నిలుస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ అందించిన పాటలు ఇప్పటికే చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. దీనికి తోడు నేపథ్య సంగీతాన్ని స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ అందించడం విశేషం. ఆయన అందించిన పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ యాక్షన్ సన్నివేశాలను మరో స్థాయికి తీసుకెళ్తుందని చిత్రబృందం నమ్మకంగా చెబుతోంది. అలాగే, సాధారణ ప్రేక్షకులకు కూడా అందుబాటులో ఉండేలా టికెట్ ధరలను నిర్ణయించడం సినిమాకు కలిసొచ్చే అంశంగా మారింది. ఈ నిర్ణయం వల్ల ఓపెనింగ్స్ మరింత భారీగా ఉండే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. పెరుగుతున్న క్రేజ్, అడ్వాన్స్ బుకింగ్స్ జోరు చూస్తుంటే 'ఉస్తాద్ భగత్ సింగ్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించడం ఖాయంగా కనిపిస్తోంది.



# దివంగత శ్రీదేవి ఆస్తి వివాదం

### కోర్టుకు బోనీ కపూర్, జాన్వీ కపూర్

దివంగత సినీ నటి శ్రీదేవికి చెందిన ఆస్తి వివాదం ఇప్పుడు మద్రాస్ హైకోర్టుకు చేరింది. చెంగల్పట్టులోని 4.7 ఎకరాల స్థలంపై హక్కుల కోసం కొందరు వ్యక్తులు వేసిన దావాను సవాలు చేస్తూ ఆమె భర్త బోనీ కపూర్, కుమార్తెలు జాన్వీ కపూర్, ఖుషి కపూర్ జాయింట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారాన్ని పరిశీలించిన జస్టిస్ టి.వి. తమిళ్‌సెల్వి నేతృత్వంలోని ధర్మాసనం, మార్చి 26 వరకు తదుపరి చర్యలపై స్టే విధిస్తూ విచారణను వాయిదా వేసింది. అసలు వివాదం ఏమిటంటే.. 1988లో ఈస్ట్ కోస్ట్ రోడ్ సమీపంలోని ఈ ఆస్తిని శ్రీదేవి అన్ని చట్టబద్ధమైన పత్రాలను సరిచూసుకుని మరీ కొనుగోలు చేశారు. అయితే, ఆ స్థలానికి తామే అసలైన వారసులమంటూ మొదలియార్ కుటుంబానికి చెందిన కొందరు వ్యక్తులు సివిల్ దావా వేశారు. ఈ వివాదం ప్రస్తుతం చెంగల్పట్టు అదనపు జిల్లా కోర్టులో కొనసాగుతోంది. కాలం గడిచిపోతున్నా ఈ కోర్టులో ఈ వివాదానికి తెర పడలేదు. ఈ క్రమంలో, తమ వద్ద అన్ని ఆధారాలు సక్రమంగా ఉన్నాయని, ఈ అక్రమ దావాను కొట్టివేయాలని కోరుతూ బోనీ కపూర్ కుటుంబం మద్రాస్ హైకోర్టులో సివిల్ రివిజన్ పిటిషన్ వేయడంతో ఈ కేసు కీలక మలుపు తిరిగింది. దీనిపై పూర్తి స్థాయి విచారణ ఈ నెల 26న జరగనుంది.